నవతెలంగాణ

నల్లగొండ

1

శనివారం | జూన్ 08, 2024 | www.navatelangana.com

గోవర్ధన్ మృతికి ఎమ్మెల్యే సంతాపం



నవతెలంగాణ-నకిరేకల్

మున్సిపాలిటీ పరిధిలోని 6వవార్డుకు చెందిన చితలూరి గోవర్ధన్ అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

పోతరాజు చెరువును పునరుద్ధరించాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



పట్టణ కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రానికి ఎదురుగా ఉన్న పోతరాజు చెరువులో చెత్తడంపింగ్‌యార్డ్‌ను తొలగించి, చెరువును పునరుద్ధరించాలని సీపీఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్ అన్నారు. శుక్రవారం చెరువును పరిశీలించి మాట్లాడారు. పోతరాజు చెరువు వద్ద అక్రమ కట్టడాలను కూడా తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి షరీఫ్, సీనియర్ నాయకులు దేశగాని బాలరాజు, గుండాల సత్తయ్య,నామనంది అంజయ్య ,తదితరులు పాల్గొన్నారు.

సాగుకు సన్నద్ధం...

- పెరగనున్న పత్తి, తగ్గనున్న వరిసాగు
- దుక్కులు దున్నుకుంటున్న రైతులు



నవతెలంగాణ-నల్లగొండటౌన్

వానాకాలం సీజన్ సమీపించడంతో రైతులు సాగు పనులకు సన్నద్ధమవుతున్నారు. రెండు రోజుల నుండి వర్షాలు కురవడంతో జిల్లాలో రైతులు దుక్కులు దున్నుకుంటున్నారు. మృగశిర కార్తె మొదలు కావడంతో వరినార్లు పోసుకునేందుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు వర్షాలు పడగానే పత్తి విత్తనాలు విత్తుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రైతులు పత్తి విత్తనాలు కొనుగోలుకు ఉరుకులు, పరుగులు పెడుతున్నారు.

పెరగనున్న పత్తి, తగ్గనున్న వరిసాగు

రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత సీజన్లో సన్నరకం ధాన్యానికి మాత్రమే బోనస్ ఇస్తామనిప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో వరిసాగు తగ్గేఅవకాశం ఉందనే అభిప్రాయం రైతులు వ్యక్తం చేస్తున్నారు. ఏటా జిల్లా వ్యాప్తంగా 70 శాతం దొడ్డురకం, 30 శాతం మాత్రమే సన్నాలు సాగుచేస్తుంటారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం సన్నాలు వేయడం రైతులకు కొంత ఇబ్బందికరంగా మారుతుంది. ఒకవేళ సాగుచేసినా అమ్మాలన్నా ఇబ్బందులు పడాల్సివస్తుందని, దిగుబడి కూడా తక్కువ వస్తుందన్నభావనలో రైతులు ఉన్నారు. ఈ వానాకాలంలో వర్షాలు బాగా కురుస్తాయని వాతావరణ శాఖప్రకటించిన కారణంగా పత్తి సాగువైపు రైతులు ఎక్కువగా మొగ్గుచూపే అవకాశముంది. దీంతోజిల్లాలో పత్తి సాగు గణనీయంగా పెరిగేఅవకాశం ఉంటుంది. ప్రస్తుత వానాకాలంలో మొత్తం 11 లక్షల ఎకరాలలో వరి, పత్తి ఇతరపంటలు సాగు చేస్తున్నట్లు గణాంకాలు చెపుతున్నాయి. అందులో వరి 5,19,160 ఎకరాలలో, పత్తి 5.40 ఎకరాల్లో సాగుకానుట్లు వ్యవసాయశాఖ పేర్కొంది. కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో వరి 4.50 లక్షల ఎకరాలకే పరిమితమై పత్తి మాత్రం 6.30 లక్షల ఎకరాల్లో సాగు కానున్నట్లు అంచనా వేస్తున్నారు.



రైతులు సాగుకు సిద్ధపడుతున్నారు..
డీఏఓ పాల్వాయి శ్రవణ్ కుమార్

వానాకాలం సీజన్ సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు.ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా దుక్కులు దున్నకున్నారు. వర్షం పడితే పత్తి విత్తనాలు పెట్టుకుంటారు. మృగశిర కార్తెలో వరినార్లు కూడా పోసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలి

- ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, ఎమ్మెలేయ జయ్‌వీర్‌రెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచి పాఠశాలల బలపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, ఎమ్మెల్యే జయ్‌వీర్ రెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.ఈనెల 19 వరకు నిర్వహించనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని నెల్లికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామస్తులు, తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల నమోదుతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మకమైన విద్యను అందించడం కోసం ప్రభుత్వం, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయడానికి ముందుకు రావాలని కోరారు . ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం ద్వారా సర్కార్ బడుల్లో చదివే పేద , బడుగు బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తుకు ఊతమిచ్చిన వారవముతామని అన్నారు.అందుకోసం పాఠశాలలో తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రాథమిక ఉన్నత ఉన్నత పాఠశాలలో తప్పనిసరిగా సబ్జెక్టు టీచర్ల కొరత లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాలల ప్రారంభోత్సవం కంటే ముందే బదిలీలు,పదోన్నతుల షెడ్యూలు పూర్తి చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం, నాగార్జునసాగర్ శాసన సభ్యులు జయ్‌వీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కొరకు ఎవరికి చేతనైనంతలో వారు కృషి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు.ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు నిబద్ధతతో కృషి చేసి ప్రభుత్వ విద్యార్థుల నమోదు పెంచి, తెలంగాణ రాష్ట్ర ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ సర్పంచ్ పమ్మి జనార్దన్ రెడ్డి ,యంఈఓ తరి రాములు,యం.ఎన్.ఓ కె.శ్రీనివాస్,టిఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేషం, ఉపాధ్యాయులు వడిత్యా రాజు,కట్టెబోయిన సైదులు,శ్రీదేవి, కృష్ణవేణి, ఎరనాగుల సైదులు, శైలజ,మంగ, బిందు, అరుణకుమారి, రాజేష్, కె.పి.వెంకటేశ్వర్లు, గ్రామస్థులు, తల్లిదండ్రులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు పటిష్ట భద్రత

- ఎస్పీ చందన దీప్తి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



ఉమ్మడి నల్లగొండ,ఖమ్మం,వరంగల్ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ఠ భద్రతా కొనసాగుతోంది. ఎస్పీ చందనా దీప్తి స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం కౌంటింగ్ హాల్ ప్రాంతంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. విజయోత్సవ ర్యాలీలకు అనుమతి తప్పనిసరి తీసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడితే ఆర్పీ యాక్ట్ ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలక్షన్ గైడ్ లైన్స్ ప్రకారం కేసు అయిన వారు భవిష్యత్‌లో పోలింగ్ ఏజెంట్లుగా అనర్హులు గా పరిగణించబడతారన్నారు. ప్రతి ఒక్కరూ ఎలక్షన్ నిబంధనలకు కట్టుబడి కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు.



తిప్పర్తి మండలంలో రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే లింకు రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలని, తారు రోడ్లను వేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరు వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ఇండ్లురులో ఇండ్లుర్ నుండి పజ్జురు వెళ్లే రోడ్డు, మామిడాలకు వెళ్లే రోడ్లను ఆ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ మండలంలో వర్షాలు పడుతున్నందన రోడ్లపై ఏర్పడ్డ గుంటల్లో నీళ్ల నిల్వ ఉండడంతో ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు భీమగాని గణేష్, కన్నెబోయిన శంకర్, పేరం లింగయ్య, నడిమ్పల్లి లింగయ్య, దొడ్డబోయిన లింగరాజు, సైదులు, రామచంద్ర, వెంకులు, ఎల్లమ్మ, అచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.



బీపీఎస్ స్కీం కింద ప్రయివేటు పాఠశాలల్లో అడ్మిషన్స్ ఇప్పించాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్లగొండటౌన్

రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యను అందించడానికి బెస్ట్ అవైలబుల్ స్కీం కింద దళిత గిరిజన విద్యార్థులకు ఫీజులు చెల్లిస్తూ ప్రయివేటు పాఠశాలలో విద్యార్థులను చదివిస్తున్నారని కానీ బిపిఎస్ స్కీం కింద సీట్లు కేటాయించని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కులవృక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కేవీపీఎస్ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సౌకర్యాలు పొందుతూ దళిత గిరిజన విద్యార్థులకు సీట్లు కేటాయించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. అధిక ఫీజులు ఎయిడెడ్ పాఠశాలలో ప్రభుత్వ జీతాలు పొందుతూ మళ్లీ విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. నల్లగొండలో సెయింట్ ఆల్ఫెన్సెస్, లిటిల్ ఫ్లవర్, నల్లగొండ పబ్లిక్ స్కూల్, నారాయణ స్కూల్, ఎంవీఆర్, ఎస్పిఆర్, ఏకలవ్య, లాంటి స్కూళ్లలో తప్పక అడ్మిషన్స్ ఇవ్వాలని కోరారు. అడ్మిషన్స్ నిరాకరిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నిమ్న జాతుల పిల్లలకు సీట్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ అధ్యక్షుడు కొండేటి శ్రీను, జిల్లా ఆఫీసు బేరర్స్ బొట్టు శివకుమార్, కోడి రెక్క మల్లన్న, పెరిక విజయ్ కుమార్, బొల్లు రవీందర్, ఉంటే పాక కృష్ణ, కోడి రెక్క రాధిక, పెరికే విజయకుమార్, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు, దంతాల నాగార్జున, పెరికే మల్లయ్య, దేవయ్య,అచ్చాలు, పెరికే మల్లయ్య, శివలింగం, తదితరులు పాల్గొన్నారు.



కూలీలను ఆదుకోవాలంటే రూ.2లక్షల కోట్లు కేటాయించాలి

- పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి
- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వ్యవసాయ రంగంలోకి యంత్రాలు రావడంతో గ్రామీణ ప్రాంతంలో పేదలకు పనులు లేకుండా పోయాయని కూలీలను ఆదుకోవాలంటే కేంద్ర బడ్జెట్‌లో రూ.2 లక్షల కోట్లు కేటాయించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం నల్లగొండలోని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పోరాటాల ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నీరుగార్చి నిర్వీర్యం చేస్తుందని, చట్టాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ఉపాధి కార్మికులపై ఉందని పిలుపునిచ్చారు. పెండింగ్ బకాయిలు చెల్లించాలి, ఉపాధి హామీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, ప్రతి కుటుంబానికి 200 రోజులు పని కల్పిస్తూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 600 రూపాయలు దినసరి కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు.మోడీ అనుసరించిన ఆర్థిక విధానాల మూలంగా వ్యవసాయ కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో 15 శాతం ఉపాధి హామీకి, నిధులు కేటాయించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలపై జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ, రాష్ట్ర కమిటీ సభ్యుడు కత్తుల లింగస్వామి, కంబాలపల్లి ఆనంద్, డి. రవి నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు గండమల్ల రాములు, మన్నెం బిక్షం, చెరుకు పెద్దులు, జిల్లా సహాయ కార్యదర్శులు కందుకూరి కోటేష్, చింతపల్లి లూర్దు మారయ్య, ఉడుగుండ్ల రాములు, సుకన్య, జోగు లక్ష్మయ్య, గోలి నరసింహ, దండు నాగరాజు, దండు శ్రీను, రత్నం యాదయ్య, సత్యం నరేష్, అంజయ్య, తులసి,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గన్యా నాయక్ తండాలో తన సొంత నిధులతో నూతనంగా ఏర్పాటు చేపించినటువంటి బోరు మోటర్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి గ్రామంలో కూడా మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎంపీపీ రేఖ శ్రీధర్ రెడ్డిలకు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ జగన్ నాయక్, ఉపసర్పంచ్ మంగ్యా నాయక్, వినోద్, ఖదీర్, రమేష్, లస్కర్, కిషన్, నారాయణ, పత్యా, లక్ష్మీ, నీలా, విజయ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్



పట్టణంలోని 17వ వార్డులోని నిరుపేద కుటుంబానికి చెందిన ఏర్పుల నరసమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం ఆమె మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతర కుటుంబ సభ్యులను పరామర్శించి దహనసంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

దేవరకొండలో వరుస దొంగతనాలు

- 16 తులాల బంగారం, 5 లక్షలా 60 వేల నగదు చోరీ

నవతెలంగాణ -దేవరకొండ



దేవరకొండ పట్టణంలో వరస దొంగతనాలు చోటు చేసుకున్నాయి. గురువారం రాత్రి, శుక్రవారం పట్టపగలు జరిగిన దొంగతనంలో 16 తులాల బంగారం ,5 లక్షల 60 వేలు నగదు, అరకిలో వెండి చోరీకి గురైంది. శుక్రవారం సీఐ ఎం. నరసింహులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని గాంధీ నగర్ కి చెందిన కందే జగదీష్ ఇంటికి తాళం వేసి 3 నెలల క్రితం అమెరికాకు వెళ్లాడు. గురువారం రాత్రి దొంగలు ఇంటికి వేసిన తాళాలు పగలగొట్టి బీరువాలోని బట్టలు, వస్తువులను చిందరవందర వేశారు. ఈ విషయం తెలుసుకున్న అతని సోదరుడు రామచంద్రం శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బీరువాలో ఉన్న 2 తులాల బంగారం, అరకిలో వెండి, 60 వేల నగదు దొంగిలించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు . శుక్రవారం మధ్యాహ్నం పక్క పక్కనే ఉన్న రెండు ఇళ్లలు తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడ్డారు. పట్టణంలోని కొండలరావు నగర్ లో నివాసముంటున్న సింగం జ్ఞానేశ్వర్ ఇంటిలో 4 తులాల బంగారం, 2 లక్షల నగదు, పక్కనే నూతన గంటి రామలింగం ఇంట్లో 10 తులాల బంగారం, 3 లక్షల నగదు చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు . నల్గొండ నుండి క్లూస్ టీం రప్పించి పోలీసులు వేలిముద్రలు సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బీసీ కులగణన ప్రారంభించండి

- బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బీసీ కుల గణన చేపట్టి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ ఏర్పాటు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీలను ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికలలో లబ్ది పొందుటకు వాడుకుంటున్నాయన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి బీసీలకు స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్లు 42శాతం పెంచుతామని హామీ ఇచ్చి నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ కూడా బీసీలకు పెంచవలసిన రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచినట్లయితే బీసీలు సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పిటిసి, వార్డు కౌన్సిలర్‌లు ఎక్కువమంది ఎన్నికయ్యే అవకాశం ఉంటుందన్నారు. బీసీలందరూ రాజకీయ పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చి ఉద్యమాన్ని కొనసాగించాలని కోరారు. బీసీల రిజర్వేషన్లు పెంచిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేకపోతే బీసీలందరం పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు ఈ కార్యక్రమంలో రాయించు నరసింహ, చిలకల మురళి యాదవ్, నరేష్, ఎర్రబెల్లి గంగాధర్, రవి, వినోద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపేందర్ కుటుంబానికి టీఎస్‌యూటీఎఫ్ బాసట

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎద్దు ఉపేందర్ అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబానికి టీఎస్ యూటీఎఫ్ ద్వారా లక్షా 20వేలరూపాయల చెక్కును శుక్రవారం అందజేశారు. స్థానిక టీచర్స్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి నాగమణి మాట్లాడుతూ సీపీఎస్ పెనుభూతం కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని సిపిఎస్ ని వెంటనే రద్దు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వర్ బక్కా శ్రీనివాస చారి జిల్లా కార్యదర్శు లు ముహూర్తాల శ్రీనివాస్ రెడ్డి చిన్న వెంకన్న మండల బాధ్యులు కట్ల మధుసూదన్, పాల్వాయి శ్రీనివాస్ ,ఎం ప్రతాపరెడ్డి ,అనంతరెడ్డి రాఘవరెడ్డి, ఉపేందర్ కుటుంబ సభ్యులు ఎత్తు ఉమా, రవి, శరత్, లక్ష్మి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం సీజ్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



మండలం లోని బాదలపురం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉన్న రేషన్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బాదలపురం గ్రామానికి చెందిన బంటు కృష్ణ ఇంటి వరండాలో అక్రమంగా నిల్వ ఉంచిన ఏడు క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు తెలిపారు. నిల్వ ఉన్న బియ్యం కృష్ణ అన్న బంటు వెంకటేశ్వర్లు కు చెందినవిగా గుర్తించమన్నారు. ఈ మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎంసెట్‌లో ర్యాంకు రాలేదని విద్యార్థి ఆత్మహత్య !



నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఎంసెట్‌లో ర్యాంకు రాలేదని విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని మేఘ్యతండా ఆవాసం రత్యాతండాలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన భుక్య రాహుల్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకొని బిటెక్‌లో చేరేందుకు ఎంసెట్ పరీక్ష రాయగా అందులో మంచి ర్యాంకు రాలేదని మనస్తాపానికి గురై ఆదివారం తల్లిదండ్రులు ఉపాధిహామీ పనికి వెళ్లిన సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

2
నవతెలంగాణ
సూర్యాపేట
శనివారం | జూన్ 08, 2024 | www.navatelangana.com

టాస్క్ శిక్షణతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు



నవతెలంగాణ-కోదాడరూరల్

టాస్క్ శిక్షణలతో బీటెక్ విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల అకాడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు, డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున రావులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ శిక్షణా తరగతులను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో నైపుణ్యత కోసం కళాశాల యాజమాన్యం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ మాట్లాడుతూ బిటెక్ విద్యార్థులకు పైథాన్, డిజాంగ్ పై ప్రత్యేక శిక్షణ ఉన్నత లక్ష్యాల సాధనకు ఎంతో దోహదపడుతుందన్నారు కళాశాల యాజమాన్యం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. టాస్క్ ట్రైనర్ రాకేష్ విద్యార్థులకు ప్రోగ్రాం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఓ కృష్ణారావు, హెచ్ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తన స్థానాలను నిలబెట్టుకున్న కాంగ్రెస్

- ఏమాత్రం పోటీ ఇవ్వని బీఆర్ఎస్
- పోరాడి ఓడిన బీజేపీ

నవతెలంగాణ-సూర్యాపేట

ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన రెండు సిట్టింగ్ స్థానాలను కైవసం చేసుకొని మరోమారు ఉమ్మడి నల్లగొండలో తన సత్తా చాటింది. నల్లగొండ, భువనగిరిలలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. గత 2019 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన ఈ రెండు సిట్టింగ్ స్థానాలను కాంగ్రెస్ గతంలో కంటే భారీ మెజార్టీతో నిలబట్టుకుంది. ఈ క్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నల్లగొండ, భువనగిరి లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ హస్తగతం చేసుకుంది. ఇదిలా వుండగా అనూహ్యంగా ఈ రెండు స్థానాల్లోనూ బీఆరెస్ పార్టీ మూడో స్థానంకు పడిపోగా, బీజేపీ రెండో స్థానంలో నిలిచింది. నల్లగొండ లోకసభ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి దేశంలోనే భారీ మెజార్టీతో గెలిచిన వారిలో ఒకరుగా నిలిచారు. రఘువీర్‌రెడ్డి 5 లక్షల 59వేల 906ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రఘువీర్‌రెడ్డికి 7,84,337ఓట్లు, బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి 2 లక్షల 24 వేల 431ఓట్లు, బీఆరెస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి 2 లక్షల 18వేల 417ఓట్లు పోలైన విషయం తెల్సిందే. ఇక భువనగిరి లోకసభ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి 2 లక్షల 22 వేల 249 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కిరణ్ కుమార్ రెడ్డికి 6 లక్షల 23,762 ఓట్లు రాగ, రెండో స్థానంలో ఉన్న బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌కు 4 లక్షల 1513 ఓట్లు, బీఆరెస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ యాదవ్‌కు 2 లక్షల 54 వేల 838 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. కాగా సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ కు 28,730 ఓట్లు వచ్చాయి.

కాగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాల్లో సూర్యాపేట మినహా మిగతా 11 ఎమ్మెల్యే స్థానాలు గెలుచుకున్న కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లోనూ అదే జోరు కొనసాగించడం విశేషం. జిల్లాలోని అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట ఎమ్మెల్యే స్థానాన్ని గెలుచుకుని మిగతా 11స్థానాల్లో రెండో స్థానంలో నిలిచిన బీఆరెస్ లోక్‌సభ ఎన్నికలకు వచ్చే సరికి బీజేపీ కంటే వెనుకబడి మూడో స్థానానికి పడిపోవడం గమనార్హం. లోక్‌సభ ఎన్నికల పుణ్యమా అని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీజేపీ ముందెన్నడు సాధించని రీతిలో ఓట్లు సాధించడం విశేషం. ఈ క్రమంలో పరిశీలిస్తే.. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాలు, రెండు లోక్?సభ నియోజక వర్గాలు ఉన్నాయి. గత శాసనసభ ఎన్నికల్లో 11 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించగా, బీఆర్ఎస్ ఒక స్థానంతో సరిపెట్టుకున్న విషయం తెల్సిందే. అదే జోష్?ను పార్లమెంట్ ఫలితాల్లో రిపీట్ చేయాలని హస్తం పార్టీ వ్యూహాలు రచించింది. ఉమ్మడి జిల్లా నుంచే ఇద్దరు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తుండటంతో ఆ పార్టీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి.



ఈ క్రమంలోనే నల్గొండ అభ్యర్థిగా కుందూరు రఘువీర్?రెడ్డి, భువనగిరి నుంచి చామల కిరణ్?కుమార్ రెడ్డిని రంగంలోకి దింపింది. దీనికితోడూ కీలక నేతలు ప్రచారాన్ని హెూరెత్తించారు. మరోవైపు శాసనసభ ఎన్నికల ఓటమితో కొంత నైరాశ్యంలో ఉన్న బీఆర్ఎస్ ఈ ఎన్నికలపై ప్రధానంగా ఫోకస్ పెట్టింది. ఈ ఎన్నికల్లో ఎలాగైనా సత్తా చాటాలనే లక్ష్యంతో వ్యూహాలకు పదునుపెట్టారు.ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలో ఏకైక ఎమ్మెల్యే మాజీమంత్రి గంటకండ్ల జగదీష్ రెడ్డి అభ్యర్థుల గెలుపు కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్?రావు లతో ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్, బీజేపీలపై వ్యతిరేకత తమకు కలిసి వస్తుందనే ధీమాతో గులాబీ పార్టీ రంగంలోకి దిగింది. కానీ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు ఎక్కడా గట్టి పోటీ ఇవ్వని పరిస్థితి తెలిసిందే.ఇదిలావుండగా తెలంగాణ లో రెండంకెల స్థానాల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ ప్రచారంలో దూసుకెళ్లింది. ఈ క్రమంలోనే నల్గొండ, భువనగిరి స్థానాల్లో గెలుపే లక్ష్యంగా తీవ్రంగా శ్రమించింది. నల్గొండ పార్లమెంట్ స్థానం నుంచి సైదిరెడ్డి పోటీ చేయగా, భువనగిరి తరపున బూర నర్సయ్యగౌడ్ రంగంలోకి దిగారు. మోదీ చరిష్మాతో తాము విజయం సాధిస్తామనే ధీమాతో ప్రచారం నిర్వహించారు. ఇందుకు తగ్గట్టుగానే కాంగ్రెస్?, కమలం పార్టీల మధ్య హెూరాహెూరీ పోరు సాగినా చివరికి హస్తం పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. తమ పార్టీ నేతలు విజయం సాధించడంతో కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు జరుపుకుంటున్నారు.

వికటించిన కొత్త అభ్యర్థుల ప్రయోగం..

ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ కొత్త అభ్యర్థులతో చేసిన ప్రయోగం వికటించిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నల్గొండలో కంచర్ల కృష్ణ రెడ్డి, భువనగిరిలో క్యామ మల్లేష్‌లను అభ్యర్థులుగా కేసీఆర్ ప్రకటించిన తర్వాత ఉమ్మడి జిల్లాలో కార్యకర్తలు నైరాశ్యం చెందారు. ప్రధానంగా రెండు పార్లమెంట్ పరిధిలో కూడా వీరి పట్ల ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు విముకభావంగా ఉన్నారు. ఎందుకంటే గుత్తా సుఖేందర్ రెడ్డి తన కుమారుడు అమిత్ రెడ్డికి టిక్కెట్ ఇవ్వాలని కోరినా ఇవ్వక పోవడం అదేవిధంగా భువనగిరి నుండి జిట్టా బాలక్రిష్ణ రెడ్డి, బూడిద భిక్షమయ్యగౌడ్‌లు టిక్కెట్ కోరగా వారికి కూడా కేసీఆర్ మొండి చేయి చూపారు. వీరికి టిక్కెట్లు కేటాయించి ఉంటే పోటీ విషయంలో హోరాహోరీ ఉండే అవకాశం ఉందని ఇప్పటికి కూడా కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు. కావాలనే జిల్లాలో పార్టీని నాశనం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థులు నేల విడిచి సాము చేశారనే విమర్శలు ఉన్నాయి. సమన్వయ లోపంతో పార్టీకి నష్టం జరిగిందనే వాదనలు లేకపోలేదు. నల్గొండ, భువనగిరి నియోజకవర్గాల కారు పార్టీ అభ్యర్థులు వ్యవహరించిన తీరుతో నేతలు నొచ్చుకున్నారని చెబుతున్నారు. రెండు స్థానాల రేసులో కారు పార్టీ స్టీరింగ్ వదిలేసిందా? కొత్త అభ్యర్థులతో చేసిన ప్రయోగం వికటించిందా ? కేడర్‌ను పట్టించుకోకపోవడంతో విజయావకాశాలు దెబ్బతిన్నాయా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎన్నికల్లో కనీసం రెండో స్థానంలో కూడా పార్టీ నిలబడక పోవడంతో ఇక ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్‌కు కష్టాలు తప్పవనే విశ్లేషణలు ఉన్నాయి. కాగా నల్గొండ, భువనగిరి లోక్ సభ నియోజక వర్గాల్లో పోలింగ్ సరళిని బట్టి కారు పార్టీ కేడర్ డీలా పడిందనే వాదనలు ఉన్నాయి.



మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ మొబైల్ యాప్‌పై శిక్షణ

నవతెలంగాణ-చివ్వేంల

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ నీటిని ప్రతి ఇంటికి అందించాలని పెన్‌పహాడ్ ఎంపీడీఓ, శిక్షకులు వెంకటేశ్వర్ రావు తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం జరిగిన మిషన్ భగీరథ తాగునీటి పథకం నల్లా కనెక్షన్ వివరాలను మొబైల్ యాప్‌లో నమోదు చేసే ప్రక్రియలో భాగంగా ఆత్మకూరు-ఎస్, చివ్వేంల, మోతే, పెన్పహాడ్, సూర్యాపేట మండలాలకు సంబంధించి ఎంపికైన గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు అధికారులకు సూచించారు. రాబోయే కాలంలో తాగునీటిని ప్రతి ఇంటికి ఎంత సరఫరా చేస్తున్నారో మొబైల్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు అజీజ్, చివ్వేంల ఎంపీడీవో సంతోష్ కుమార్, ఆత్మకూరు ఎంపీడీవో హసీం, చివ్వేంల ఎంపిఓ గోపి, ఆత్మకూరు ఎంపిఓ సంజీవ, మోతే ఎంపిఓ హరి సింగ్, సూర్యాపేట ఎంపీఓ పరంకుశరావు, ఆత్మకూరు, చివ్వేంల, మోతే, పెన్ పహాడు, సూర్యాపేట మండలాల పంచాయతి కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, మల్టీపర్పస్ వర్కర్లు, ఆశా వర్కర్లు, ఈ పంచాయతీ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



కేసుల సత్వర పరిష్కారానికి న్యాయవాదులు సహకరించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

జిల్లా అదనపు న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయవాదులు సహకరించాలని హుజూర్ నగర్ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్యామ్ శ్రీ న్యాయవాదులను కోరారు. శుక్రవారం ఆమె పదవీ బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు పూలమాలలు బొకేలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ దీర్ఘకాలిక పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. బాధితులకు సత్వర న్యాయం అందించటానికి న్యాయవాదులు తమతో కలిసి రావాలన్నారు. అదేవిధంగా కోర్టులో మౌలిక సదుపాయాల కల్పన సిబ్బంది కొరత వంటి సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సామల రామిరెడ్డి జక్కుల వీరయ్య న్యాయవాదులు నారపరాజు శ్రీనివాసరావు రవికుమార్ కాలువ శ్రీనివాసరావు సిహెచ్ యాదగిరి అంబటి శ్రీనివాసరెడ్డి రేణుకాదేవి రమాదేవి శ్రీలక్ష్మి చల్లా కృష్ణయ్య కుక్కడప సైదులు నారాయణరెడ్డి నగేష్ రాథోడ్ చక్రాల సురేష్ గోపాలకృష్ణమూర్తి ఎం ఎస్ రాఘవరావు రమణారెడ్డి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



యువత స్వయం ఉపాధి ఎంచుకోవాలి

- ఎమ్మెల్యే మందుల సామేల్

నవతెలంగాణ-తుంగతుర్తి

యువత స్వయం ఉపాధి మార్గం ఎంచుకుని, 10 మందికి ఉపాధి కల్పించే దిశగా యువత అడుగులు వేయడం అభినందనీయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో తూర్పుగూడెం గ్రామానికి చెందిన గుండగాని రామకృష్ణ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఎలక్ట్రికల్ సానిటరింగ్ షాపును శుక్రవారం ఎమ్మెల్యే మందుల సామేల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధరలు, నాణ్యత విషయంలో వినియోగదారుల నమ్మకాన్ని పెంచే విధంగా వ్యాపారం నిర్వహించి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఓరుగంటి సత్యనారాయణ, రామ్మూర్తి, గుడిపూడి నారాయణరావు, మేనేని మాధవరావు, గుండగాని సుధాకర్,కొండ రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, రాములు ఉప్పల శ్రీనివాస్, బొంకూరి సుమన్ రంజిత్ జనార్ధన్ బొంకురి నాగయ్య తదితరులు పాల్గొన్నారు..

మిషన్‌భగీరథపై ఇంటింటి సర్వే

నవతెలంగాణ-పెన్‌పహాడ్



గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అవసరాల మేరకు తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తుందని అందుకోసం మిషన్ భగీరథపై అధికారుల ఇంటింటి సర్వే నిర్వహించనున్నారని ఎంపీడీవో జంజనాల వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో అందిస్తున్న మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందుతుందా అందితే వచ్చే నీరు సరిపోతుందా అనే విషయాలు తెలుసుకునేందుకు గ్రామపంచాయతీ కార్యదర్శి నేతృత్వంలో సిబ్బంది ప్రభుత్వ సూచనల మేరకు అధికారులు సర్వే చేపట్టనున్నట్లు, విస్తీర్ణం పెద్దగా ఉండే గ్రామాల్లో సర్వే చేసేందుకు అంగన్వాడి, ఆశా కార్యకర్తల, గ్రామపంచాయతీ సిబ్బంది సహకారం తీసుకునే అవకాశం ఉందని, పది రోజుల్లో సర్వే పూర్తి చేసి వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో పొందుపరచాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేపట్టాలని వివరాలు పక్కాగా ఉండాలని తెలిపారు. సమగ్ర వివరాలను ప్రభుత్వానికి సమర్పించాలని ఇందులో ఎలాంటి పొరపాటు ఉండొద్దని పది రోజుల్లో పూర్తయ్యేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని ఆయన తెలిపారు. మండలంలో 29 గ్రామపంచాయతీలలో ఆవాస గ్రామాలలో సర్వే చేపట్టాలని, గత సర్కారు గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం కింద ట్యాంకులు నిర్మించి, మనిషికి కనీసం 100 లీటర్ల నీటిని అందించేందుకు ప్రణాళికలు చేసిందని, చివరి వరకు నీరు అందుతుందా లేదా అనే విషయమై నేటి ప్రభుత్వం సర్వే చేయాలని నిర్ణయించిందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి కులాయి ఉందా? ఎన్ని రోజులకు ఒకసారి నీరు వస్తుంది? మనిషికి సరిపడా మిషన్ భగీరథ నీరు సరపర అవుతున్నాయా? స్వచ్ఛమైన నీళ్లు వస్తున్నాయా? తదితర విషయాలు సర్వేలో తెలుసుకోనున్నట్లు తెలిపారు. ప్రతి మనిషికి 40 లీటర్ల నీటిని అందించడం సర్కార్ బాధ్యత కావడంతో సర్వే చేయడం ద్వారా క్షేత్రస్థాయి పరిస్థితులు పక్కాగా తెలుస్తాయని ప్రభుత్వం భావిస్తుందని ఆయన పేర్కొన్నారు.

విద్యా సంస్థలను నిలబెట్టే బాధ్యత ప్రజాప్రతినిధులదే


- తెలంగాణ పౌరస్పందన రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే.మంగ

నవతెలంగాణ-హుజూర్‌నగర్



రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో నడుస్తున్న అన్ని విద్యాసంస్థలను నిలబెట్టే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని తెలంగాణ పౌరస్పందన రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే మంగ, జిల్లా అధ్యక్షుడు ఆర్ ధనమూర్తి అన్నారు. శుక్రవారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో సర్పంచులు నుండి ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల్లో మంత్రుల వరకు ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసి ప్రైవేట్ సంస్థలకు దీటుగా అవి నడిచే విధంగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ కృషి చేయాలి. ప్రయివేట్ విద్యా సస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యాబోధన చేసి విద్యార్థులకు అత్యధిక మార్కులు తెప్పించిన పాఠశాలలో కళాశాలలో డిగ్రీ కాలేజీలు ఉన్నాయన్నారు. పేద మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న ప్రకటనలకు ఆకర్షితులై ప్రైవేట్ కళాశాలలో విద్యార్థులు చేర్పించి ఫీజులు కట్టలేక ఆర్థకంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామ ప్రాంతంలో ఉన్నటువంటి పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని పాఠశాలను పరిశుభ్రం చేయడానికి సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. మంచి మంచినీటి కొరత లేకుండా చూడాలన్నారు. టాయిలెట్లు పరిశుభ్రం చేసే విధంగా సిబ్బందిని నియమించాలన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులతో కలిసి చక్కటి ప్రణాళికతో ప్రజాప్రతినిధులు వివిధ సందర్భాల్లో అవగాహన సదస్సు నిర్వహించి గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థుల యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ తెలియజేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు కూడా రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారన్నారు ప్రజాప్రతినిధులు విద్యాశాఖ ఉమ్మడి కృషితో పాఠశాలల్లో కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. అదే విధంగా పాఠశాలల్లోనూ కళాశాలలోనూ ఖాళీగా ఉన్న ఖాళీలన్నింటిని భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి, ప్రాంతీయ కమిటీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి వెంకట్‌రెడ్డి, బాబురావు , బి అరుణ్, డి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ తాగునీరు ఇవ్వాలి



నవతెలంగాణ-తుంగతుర్తి

నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీరు అందించేందుకు ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని ట్రైనర్ ఆఫ్ ట్రైనీ(ఎంపీడీవోలు) అధికారులు శేషు కుమార్, వెంకటేశ్వరరావులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ పంచాయతీ కార్యదర్శులకు, మల్టీపర్పస్ వర్కర్లకు, అంగన్వాడీలకు, మిషన్ భగీరథ మొబైల్ యాప్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ నీరు యాప్‌లో నల్ల కలెక్షన్ ఉన్న యజమాని వివరాలు ఏ విధంగా నమోదు చేయాలో ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ అయా గ్రామాల అధికారులు గ్రామాల్లో ప్రతి ఇంటికి క్షేత్రస్థాయిలో పర్యటించి మిషన్ భగీరథ నల్ల కలెక్షన్ ఉందా ? లేదా అనే విషయాలు పరిశీలించాలని అన్నారు. నల్ల కలెక్షన్ ఉంటే ఆ ఇంటి యజమాని యొక్క ఆధార్ కార్డుతో పాటు ఫోటోలు మొబైల్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి ఎన్ని లీటర్ల నీరు అందుతుంది లేదా అనే వివరాలతో పాటు నీరు ప్రతిరోజు సరఫరా అవుతుందా లేదా అనే వివరాలు కూడా మొబైల్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఒకవేళ గ్రామంలోని గృహాలకు మిషన్ భగీరథ నల్ల కలెక్షన్ లేని విషయాలు కూడా యాప్ లో నమోదు చేసి అట్టి ఇంటికి త్వరితగతిన నల్ల కలెక్షన్ ఇచ్చేయవలసిన బాధ్యత గ్రామ కార్యదర్శులపై ఉందన్నారు.ఇట్టి సర్వే పది రోజుల్లో పూర్తి చేయాలని కోరారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రతి ఇంటిలో ఉన్న ప్రతి మనిషికి 100 లీ. చొప్పున సురక్షితమైన నీటిని అందించాలని అన్నారు. గ్రామాలలో ఉన్న వాటర్ పైప్ లైన్ లీకేజీని ఎప్పటికప్పుడు అరికట్టి నీటిని సక్రమంగా సరఫరా చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన తాగునీరు ఏ విధంగా అందిస్తున్నాము నీటిని ఎలా శుద్ధి చేస్తున్నాము అనే అంశాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల ఎంపీఓలు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు . మల్టీ వర్కర్స్ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-నేరేడుచర్ల



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అభ్యసించవచ్చని మండలంలోని పెంచికల్ దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పెంచికల్ దిన్న గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పనులు చేసుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు వెళ్లి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తామని, డిజిటల్ బోర్డుల ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఆంగ్ల మధ్యమంలో బోధిస్తామన్నారు. పాఠశాలలోని విద్యార్థులు వివిధ క్రీడల్లో రాష్ట్రస్థాయిలో ఎంపిక అయ్యారని, దాతల సహకారంతో కంప్యూటర్ విద్యను అందిస్తున్నామన్నారు. బాగా చదివే విద్యార్థులకు దాతల ద్వారా నగదు ప్రోత్సాహాలు అందిస్తూ నోట్ బుక్స, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు మరియు నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందిస్తుందని ఇలా అన్నీ సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెంచికల్ దిన్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిరికొండ అనిల్ కుమార్ ఉపాధ్యాయులు టి రాఘవరెడ్డి ఏ వెంకటేశ్వర్లు కె.ఆర్ శ్యాంసుందర్ బి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.




పెండింగ్ డీఏలను ప్రకటించాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.రాములు

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించి పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే ప్రకటించాలని రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం స్థానిక టీఎస్‌యూటీఎఫ్ భవన్‌లో జిల్లా అధ్యక్షులు ఎన్. సోమయ్య అధ్యక్షతన జరిగిన టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 12వ తారీకు నుండి పాఠశాలలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పాఠశాలలు తెరిచినప్పటికె విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు ఏకరూప దుస్తులు అందజేయాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణకు సర్వీస్ పర్సన్స్ ను వెంటనే నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సప్లమెంటరీ బిల్స్ సరెండర్ లీవ్స్, మెడికల్ బిల్స్, జీపిఎఫ్ రుణాలు, పార్ట్ ఫైనల్స్ బిల్లులు ఆర్థిక శాఖ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్ ,రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాసరెడ్డి ,కె అరుణ భారతి, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య జిల్లా కార్యదర్శిలు సిహెచ్ వీరారెడ్డి, బి పాపి రెడ్డి, ఎం నాగేశ్వరరావు, వి .రమేష్, ఎస్ సాంబయ్య పాల్గొన్నారు.



విద్యార్థుల నమోదే లక్ష్యంగా బడిబాట నిర్వహించాలి

- బడిబాటలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
- శ్రీరంగాపురంలో బడిబాటను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈఓ అశోక్

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యార్థుల నమోదే లక్ష్యంగా బడిబాటలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని శ్రీరంగాపురంలో బడిబాట కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థుల నమోదును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలయ్యే సంక్షేమ పథకాలు తల్లిదండ్రులకు అవగాహన పరచాలన్నారు. రోజువారీగా విద్యార్థుల నమోదు వివరాలను మండల విద్యాధికారి ద్వారా జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పంపాలన్నారు. బడిబాటలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మ ఆదర్శ కమిటీలు బడిబాట నమోదులో సహకారం అందించాలన్నారు. పాఠశాలలు పున ప్రారంభమయ్యే నాటికి అమ్మ ఆదర్శ కమిటీల పనులు పూర్తి చేయాలన్నారు. పాఠ్య పుస్తకాలు విద్యార్థుల దుస్తులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భానుమతి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదకు జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజపేటలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాజపేట గ్రామానికి చెందిన నిరుపేద నిరుపేద కుటుంబానికి చెందిన దొంతి మహేష్‌కు ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం జైశ్రీరామ్ ఫౌండేషన్ తరపున శుక్రవారం రూ.60,003 ఆర్థికసాయంగా అందజేశారు.ఈ



కార్యక్రమంలో ఊట్కూరి అశోక్‌గౌడ్, కుమ్మరి లక్ష్మణ్, చింతల కృష్ణ, సంగెం మధు, ఎర్రగోకుల వినోద్, కోయమధు, ఎర్రగోకుల కృష్ణ, చింతల దేవదాసు, భరత్, ప్రశాంత్, అభయ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులు, పలువురు జైశ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులకు, దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

ఆలేరు అభివృద్ధికి శ్రీకారం చుడుతున్న బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని, ఆలేరు పట్టణ అభివృద్ధికి, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శ్రీకారం చుడుతున్నారని ఆలేరు అఖిలపక్ష కో- కన్వీనర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి సలీం మండలకేంద్రంలో శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆలేరు పట్టణ అభివృద్ధికి రాష్ట్ర నిధులతో పాటు ,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సహకారంతో కేంద్ర నిధులను తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడతారన్నారు.ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎంతో కృషి చేస్తున్నారని తెలియజేశారు. త్వరలోనే ఆలేరు ప్రజల కళా సహకారం కాబోతుందన్నారు.అభివృద్ధి కొరకు పాలక,ప్రతిపక్షాలను కలుపుకొని పనిచేస్తారని, అన్ని పక్షాలు, వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, స్థానిక ప్రజలు, సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. గెలుపు వరకే పార్టీలని ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం అభివృద్ధి నేపథ్యంలో అందరి వాడని పేర్కొన్నారు.

కస్టమర్ల అభిమానం చూరగొన్న కాకు ఇన్‌ఫ్రా డెవలపర్స్

- నమ్మకానికి మారుపేరు కాకు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్









రాష్ట్ర వ్యాప్తంగా 8ఏండ్లుగా 12 ప్రాజెక్టులను మెగా వెంచర్లను అభివృద్ధి చేసి పూర్తిచేసిన ఏకైక సంస్థ కాకు ఇన్‌ఫ్రా డెవలపర్స్. హెచ్‌ఎండీఏ, వైటీడీఏ,డీటీసీపీ, ఫార్మ్‌ల్యాండ్ వెంచర్లను అన్ని రకాల అనుమతులతో, అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తూ కస్టమర్లకు అందుబాటు ధరలో వాటిలోని విక్రయిస్తున్న సంస్థ.

30 ఎకరాలలో కాకు మహా తేజ మెగా వెంచర్....

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుష్కరిణి అనుకోని 30 ఎకరాలలో హిల్‌వ్యూ మెగా వెంచర్‌ను కాకు ఇన్‌ఫ్రా డెవలపర్స్ అన్ని రంగులతో ఏర్పాటు చేసింది.యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుంచి మల్లాపూర్ వెళ్లే రూటును 60 ఫీట్ల రోడ్డుతో ఏర్పాటు చేశారు.వెంచర్ ప్రధాన ద్వారంలో సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఆర్చిని ఏర్పాటు చేసి, ఆధ్యాత్మిక వాతావరణ కోసం శ్రీకృష్ణుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. శ్రీకృష్ణ విగ్రహంపై వాటర్‌పాల్స్ ఉండడంతో వెంచర్‌కు విగ్రహం హైలెట్ గా నిలిచింది. వెంచర్‌లో విశాలమైన పార్కులు, సంస్కృతి ఉట్టిపడేలా గుడారాల నిర్మాణం చేపట్టింది. వెంచర్లో సుమారు 40 ఫీట్ల రోడ్డు, 30 ఫీట్లు, 60 ఫీట్ల రోడ్లను ఏర్పాటు చేశారు.పిల్లలు ఆడుకోవడానికి చిల్డ్రెన్ పార్క్, వ ం ం చి నీ ట సౌ క ర్యం కల్పించారు.

వెంచర్ హైలెట్స్ ....

మెయిన్ గేట్ విత్ బ్యూటిఫుల్ ఆర్చ్ నిర్మాణం,వైటీడీఏ అప్‌లోడ్ లేఅవుట్ విత్ గేటెడ్ కమ్యూనిటీ. 6 ఫీట్ల రోడ్డులో సెంట్రల్ లైటింగ్ విత్‌ల్యాండ్ స్కేటింగ్, ఎలక్ట్రిసిటీ విత్ స్ట్రీట్ లైట్స్, ఓవర్ హెడ్‌వాటర్‌ట్యాంక్ విత్ వాటర్ కనెక్టివిటీ, అండర్‌గ్రౌండ్ డ్రయినేజీతోపాటు ప్లాంటేషన్ ఏర్పాటు. చిల్డ్రన్ పార్క్, వెల్ డెవలప్డ్ పార్క్ అవెన్యూ ప్లాంటేషన్, అండర్ కన్‌స్ట్రక్షన్ డూప్లెక్స్ విల్లాస్, బ్యాంకు లోన్ సౌకర్యం, రెడీ టు కన్‌స్ట్రక్షన్ అపార్ట్మెంట్స్ షూట్ రూమ్స్, డూప్లెక్స్ విల్లాస్, బ్యూటిఫుల్ కాటేజెస్ విత్ స్విమ్మింగ్‌పూల్ నిర్మాణం చేయనున్నట్టు తెలిపారు.

కస్టమర్ల సహకారంతో 12 ప్రాజెక్టులు పూర్తి
జేఎండీ గిలక వెంకటేశ్వర్లు



రియల్ ఎస్టేట్ రంగంలో 30 ఏండ్ల అనుభవంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వెంచర్లు ఏర్పాటు చేశాం.ముఖ్యంగా శ్రీశైలం హైవే, వరంగల్ హైవే, ఓఆర్ఆర్ పక్కన వెంచర్లు నెలకొలిపాం. కస్టమర్ల సహకారంతో 12 మెగా ప్రాజెక్టులను పూర్తి చేశాం.ఇప్పటివరకు తమ వెన్నంటి ఉన్న మార్కెటింగ్ మిత్రులకు కస్టమర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు.

కస్టమర్ల అభివృద్ధే ధ్యేయంగా వెంచర్ ఏర్పాటు
సీఎండీ కాకు శివకుమార్‌యాదవ్



కస్టమర్ల ఆధ్వర్యంలో యాదాద్రి దేవస్థానానికి అతిసమీపంలో 30 ఎకరాలలో మెగావెంచర్ ఏర్పాటు చేశామని కాకు ఇన్‌ఫ్రా చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ కాకు శివకుమార్‌యాదవ్ తెలిపారు.8 ఏండ్లుగా కస్టమర్లు ప్రతివెంచర్‌లోనూ ప్లాట్లను కొనుగోలు చేస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈరోజు పెట్టుబడి రేపటికి పిల్లల భవిష్యత్‌కు ఉపయోగపడుతుందన్నారు.

గ్రూప్ 1 అభ్యర్థులు సరైన జాగ్రత్తలు తీసుకోవాలి

- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

టీజీపీఎస్సీ గ్రూప్ -1 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే అభ్యర్థులకు నేడు మరొకసారి సూచించారు. ఈ నెల 9 వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, పరీక్షాకేంద్రంలోకి ప్రవేశించడానికి ఉదయం 09.00 గంటల నుండి 10.00 గంటల వరకు అనుమతి ఉంటుందని, ఉదయం 10.00 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైననూ పరీక్షహాలు లోనికి అనుమతించబడరని,పరీక్షాకేంద్రం మెయిన్‌గేట్ ఉదయం 10.00 గం.లకు మూసివేయబడుతుందని తెలిపారు.పరీక్షాకేంద్రాల గురించి, హాల్‌టికెట్ డౌన్ లోడ్ గురించి జిల్లాస్థాయి హెల్ప్ లైన్ నెం. 8331997006, 8331997037 సంప్రదించాలని, హాల్ టికెట్‌ను http://www.tspsc.gov.in వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని, హాల్‌టికెట్ ను A4 పేపర్ నందు ప్రింట్ తీసుకోవాలని తెలిపారు. హాల్‌టికెట్‌లోని నిర్దేశిత స్థలంలో అభ్యర్థి లేటెస్ట్ ఒరిజినల్ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను గమ్‌తో అతికించాలని, అభ్యర్థులు పరీక్షహాలుకు హాల్‌టికెట్‌తో పాటుగా ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్, పాన్‌కార్డ్, ఓటరు ఐడి కార్డు, ఇతర ప్రభుత్వ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి, బ్లూ / బ్లాక్‌బాల్ పాయింట్ పెన్‌ను తప్పనిసరిగా తీసుకెళ్లాలని, ఒకవేళ హాల్‌టికెట్‌లో ఫొటో సరిగా ముద్రణ కాకపోయినా, లేదా కనిపించనట్లయితే అభ్యర్థి గెజిటెడ్ అధికారి/ అభ్యర్థి చివరగా చదివిన సంస్థ ప్రిన్సిపాల్ చేత ధృవీకరించబడిన మూడు (3) పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను, అండర్‌టేకింగ్ ఫామ్ (TSPSC వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఫార్మాట్‌తో) తో పాటుగా తీసుకురావాలి. అట్టి ఫోటోలు, అండర్‌టేకింగ్ ఫామ్ ను పరీక్ష హాల్ లోని ఇన్విజిలేటర్‌కు సమర్పించినట్లయితే అభ్యర్థి పరీక్షకు అనుమతించబడతారని, లేనట్లయితే అభ్యర్థిని పరీక్ష హాల్ లోకి అనుమతించబడరని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష సమయం పూర్తయ్యే వరకు పరీక్ష హాలు నుండి బయటకు వెళ్ళేందుకు అనుమతించబడరని, పరీక్షహాలును వదలి వెళ్ళే ముందు, అభ్యర్థి ఓఎంఆర్ ఆన్సర్ షీట్ ను ఇన్విజిలేటర్‌కు అందజేయాలని, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ ద్వారా అభ్యర్థి తన బయోమెట్రిక్ ను క్యాప్చర్ చేసే వరకు పరీక్ష హాలు నుండి బయటకు అనుమతించబడరని, అభ్యర్థి ఎవరైనా తన బయోమెట్రిక్‌ను ఇవ్వకపోతే వారి ఓఎంఆర్ షీట్ మూల్యాంకనం చేయబడదని తెలిపారు.

రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



మునుగోడు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి వెంటనే మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు కుక్కల నరసింహ కోరారు. గురువారం ఆయన మండలకేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు.ఎంపీ ఎన్నికల్లో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వెంటనే మంత్రి పదవి ఇవ్వాలని కుక్కలనర్సింహ అధిష్టానాన్ని కోరారు.తెలంగాణ సాధనలో భువనగిరి ఎంపీగా కీలక భూమిక నిర్వహించి తెలంగాణ రాష్ట్ర ప్రజల కల సాకారం చేశారన్నారు అప్పట్లో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కేసీఆర్ గాలివీచినా, అత్యధిక మంది స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు బీఆర్‌ఎస్‌కు చెందిన వారే ఉన్నప్పటికీ ఎమ్మెల్సీగా గెలుపొందిన చరిస్మాగలిగిన నాయకుడు రాజగోపాల్‌రెడ్డి అన్నారు. అనంతరం ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచి అప్పట్లోనే కేసీఆర్‌కు తన సత్తా చూపారన్నారు. కరోనా కష్టకాలంలో పేదలను ఆదుకునేందుకు తన తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి గడపకు నిత్యావసర సరుకులు పంపించిన ఏకైక నాయకుడు రాజగోపాల్‌రెడ్డి అన్నారు.కార్యకర్తలకు ఆపద వచ్చిందంటే ఆదుకునే సేవాగుణం కలిగిన నాయకునికి మంత్రి పదవి ఇచ్చి మునుగోడు అభివృద్ధికి సహకరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

11న జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం: జెడ్పీ సీఈఓ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఈనెల 11వ తేదీ మంగళవారం ఉదయం 10-30 గంటలకు జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయములో సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎం.శోభారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా ప్రజా పరిషత్ సభ్యులు, జిల్లా స్థాయి అధికారులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటపై సమీక్షాసమావేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంపై ఎంపీడీఓ సత్య ఆంజనేయ ప్రసాద్ అధ్యక్షతన మండల నోడల్ అధికారి లక్ష్మి ఆధ్వర్యంలో మండల స్థాయి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఏపీసీ చైర్మెన్లకు ఏపీఎంఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ బడీడు పిల్లలను బడిలో చేర్పించాలన్నారు.పాఠశాలలో జరిగే పనులు 90శాతం పూర్తయ్యాయని తెలిపారు.ఇతరపనులను త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. జూన్ 6 నుండి 19వరకు జరిగే జయశంకర్ బడిబాట కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యమై పాఠశాలను బలోపేతం చేయాలని తెలిపారు. మండల నోడల్ అధికారి లక్ష్మీ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో అందర్నీ కలుపుకొని ముందుకెళ్లాలని, యూనిఫామ్స్ సకాలంలో పాఠశాలలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్యామసుందరి, రామచంద్రయ్య, ఏపీఎం మీనా, ఏపీపీసీ చైర్మెన్లు సంతోష, జ్యోతి, కవిత, పద్మ ప్రధానోపాధ్యాయులు జ్యోతిరాజు, రాములు, శ్రీనివాస్, సరోజ, విద్యావతి, వేణుగోపాల్, ఎంఐఎస్ చైతన్యసీఆర్పీలు మద్దెల.తిరుపతి, శ్రీనివాస్, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించిన అందె మల్లమ్మ , గణపురం వెంకటేష్ కుటుంబలకు, పద్మశాలికి చేయూత సభ్యులు శుక్రవారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు 50 కిలోల చొప్పున బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి చేయూత సభ్యులు డాక్టర్ చింతకింది మురహరి, చిక్క శ్రావణ్ కుమార్, వంగరి శివకుమార్, డాక్టర్ చింతకింది వెంకటేష్, అందే బాలరాజు, గజ్జెల రమేష్, చింతకింది వెంకటేష్, బేతి బాలరాజు, ఎన్నం సోమరాజు, ఎలగందుల దయాకర్, చింతకింది బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



కృషి, పట్టుదలతో పనిచేస్తేనే వ్యాపారరంగంలో రాణింపు

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కృషి,పట్టుదలతో పనిచేసినప్పుడే వ్యాపారరంగంలో రాణిస్తారని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు మండలకేంద్రంలోని ఏకశిల స్కూల్‌కు వెళ్లే దారి పక్కన శుక్రవారం బిట్టు డిజిటల్, ఫ్లెక్సీ, ప్రింటింగ్‌ప్రెస్‌ను ఆయన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాలు రాలేదని యువత నిరాశపడకుండా స్వయం ఉపాధి ద్వారా మార్కెట్‌లో ఉన్న అవకాశాలు అందుపుచ్చుకొని వృద్ధిలోకి రావాలని సూచించారు. బిట్టు డిజిటల్ ప్రింటింగ్ ప్రెస్ యజమాని పాకాల దీక్షిత్‌పాల్‌ను ఈ సందర్భంగా అభినందించారు.ఆలేరు ప్రాంత ప్రజలందరూ ఆలేరు వ్యాపార అభివృద్ధి కొరకు భువనగిరి, జనగాం లాంటి ప్రదేశాలకు వెళ్లకుండా స్థానికలను ప్రోత్సహిం చాలన్నారు.బిట్టు డిజిటల్ ప్రింటింగ్ ప్రెస్ ప్రొప్రైటర్ పాకాల దీక్షిత్‌పాల్ మాట్లాడుతూ మావద్ద ఫ్లెక్సీ ప్రింటింగ్, ఫొటో, ఫ్రేమ్స్, విసిటింగ్, కార్డ్స్, వై నైల్, ప్రింటింగ్ స్టిక్కర్, ప్రింటింగ్ క్లాత్, ప్రింటింగ్ లాంటి సేవలు ఆలేరు ప్రాంత వినియోగదారులకు అందుబాటు ధరల్లో తయారుచేసి ఇస్తామన్నారు. జనగామ, భువనగిరి ప్రాంతాలకు వెళ్లకుండా అక్కడిరేట్లకే ఇక్కడ కావాల్సిన మా సేవలను వినియోగించుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు మర్రెడ్డి సామిరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు ఎంఎ ఎజాజ్, పుట్ట మల్లేశం, పీఏసీఎస్ డైరెక్టర్ కె.సాగర్‌రెడ్డి, కాంగ్రెస్ మహిళా జిల్లాఅధ్యక్షురాలు నీలం పద్మావెంకటస్వామి, పాస్టర్లు క్రిస్టఫర్, సత్యపాల్‌రెడ్డి, డేవిడ్‌రాజ్, నమిలే మహేందర్, వల్లేపు ఉప్పలయ్య, ముదిగొండ శ్రీకాంత్,కలకుంట్ల లోకేష్, ద్వారపు శంకర్, ఎండి బాబా, ఎండిగౌస్, క్రిస్టఫర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



విత్తనాల కొరతను తీర్చాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రైతులకు ఎదురవుతున్న విత్తనాల కొరతను తీర్చి వానకాలపు పంటసాయం వెంటనే విడుదల చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు.శుక్రవారం సుందరయ్య భవన్ భువనగిరిలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్ అధ్యక్షతన నిర్వహి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం రైతులు విత్తనాలు విత్తే సీజన్ వచ్చినా నేటికీ వరి,పత్తి విత్తనాలు అందుబాటులో లేవన్నారు. ప్రభుత్వం అన్ని రకాల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు.నకిలీ విత్తనాల మీద ప్రభుత్వ నిఘా ఉండాలని కోరారు. ఎన్నికల కోడ్ ముగిసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఇళ్లు, స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్స్ వెంటనే అర్హత కలిగిన వారందరికీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని గ్రామాలకు బస్సులను నడిపి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, ఎదునూరి మల్లేశం, అన్నంపట్లకృష్ణ,, మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, ఎల్లాంల వెంకటేశ్, జిట్టా అంజిరెడ్డి, అబ్దుల్లాపురం వెంకటేష్, కొండాపురం యాదగిరి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన జిల్లా అథ్లెట్స్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఈనెల 6, 7వ తేదీలలో హనుమకొండ జిల్లాలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పురుషుల, మహిళల యూత్ ఛాంపియన్ షిప్ పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లా అథ్లెట్స్ 4 గోల్డ్‌మెడల్స్ 8 సిల్వర్‌మెడల్స్ 3 బ్రాంజ్ మెడల్స్ తో మొత్తం 15 పథకాలను సాధించి రాష్ట్రస్థాయిలో ముందు వరుసలో నిలిచారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కోనేటి గోపాల్ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయి పతకాలు సాధించిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు స్టాన్లీ జోన్స్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సారంగపాణి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గం అభినందించారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోనేటి గోపాల్ తెలిపారు.పతకాలు సాధించిన వారు మల్లిక 10000 మీ ప్రథమ & 5000మీ ద్వితీయ, సునీల్ 5000మీ సిల్వర్, 1500మీ సిల్వర్, సచిన్ డిస్కస్‌త్రో ప్రథమ, చంద్రశేఖర్ ప్రసాద్ స్టీపుల్ చేజ్ ద్వితీయ, నిఖిత 400మీ,400హార్డిల్స్ ప్రథమ, ప్రదీప్ హ్యామర్‌త్రో ద్వితీయ, బుచ్చమ్మ షాట్‌పుట్ ద్వితీయ, ఉషారాణి 1500మీ తృతీయ పవన్ రాజ్ 150మీ ప్రథమ, రాహుల్ డిస్కస్‌త్రోలో ద్వితీయ సాధించారు.

కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాసుమున్షిని కలిసిన ఎంపీ



నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షిని వారి నివాసంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సన్మానించి. పుష్పగుచ్ఛం అందజేశారు.ఎంపీగా గెలిచినందుకు ఆమె కిరణ్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

అంజయ్య సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఐలి అంజయ్య సేవలు చిరస్మరణీయమని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. పట్టణంలోని గురువారం మోట కొండూరు మండలం ఇక్కుర్తి గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు స్వర్గీయ ఐలి అంజయ్య సంతాప సభ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంజయ్య ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్తా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఐలి సత్తయ్య మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య మండల కమిటీ సభ్యులు తెడ్డు ఆంజనేయులు, పానుగంటి రవి, గాదపాక కిష్టయ్య, వీరబోయినస్వామి, సరళ, బుడ్డ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి



నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు.శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్‌పరిధిలోని తంగడపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, ఉపాధ్యాయులతో కలిసి ఆయన బడిబాట కరపత్రాలను విడుదల చేశారు.అనంతరం బడిబాట ర్యాలీ నిర్వహించారు. బడీడు పిల్లలను, బడి మానిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు భార్గవి, ఉపాధ్యాయులు నర్సింగ్‌రావు, శ్రీరాములు, మోటె సత్తయ్య, వెంకటయ్య, రాజేంద్రప్రసాద్, రవి, బీవీ.రావు, నర్సింహ, రమాదేవి, మంగమ్మ, శ్వేత, కిరణ్, యాదయ్య, శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, అనిత, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అనుమతి లేని పాఠశాలలో అడ్మిషన్ తీసుకొని మోసపోకూడదు

నవతెలంగాణ-వలిగొండ రూరల్



అనుమతిలేని పాఠశాలలో అడ్మిషన్‌తీసుకుని మోసపోకూడదని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వేముల నాగరాజు అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని పులిగిల్ల గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల అనే పేరుతో అడ్మిషన్లకు తిరుగుతా ఉన్నారు. అనుమతి లేని పాఠశాలలో అడ్మిషన్లు తీసుకొని మోసపోవద్దన్నారు.20 రోజులకింద వలిగొండ మండల కేంద్రంలో శ్రీ చైతన్య పాఠశాల అనే బోర్డు పెట్టి అడ్మిషన్లు తీసుకున్న పరిస్థితి దీన్ని వెంటనే జిల్లా విద్యాధికారి దృష్టికి తీసుకుపోగా వారు స్పందించారు.ఈ పాఠశాలకు ఎలాంటి గుర్తింపు పర్మిషన్లు లేవు అడ్మిషన్లు వేసి తల్లిదండ్రులు మోసపోవద్దు అని చెప్పి జిల్లా విద్యాధికారి సూచించారు. ఆ తర్వాత మండల విద్యాధికారి శ్రీ చైతన్య పాఠశాలపై కేసు నమోదు చేశారు. ఇలాంటి పాఠశాలల్లో మీ మీ పిల్లలను చేర్చి అడ్మిషన్ల పేరుతో ఫీజులు కట్టి మోసపోవద్దని ఇలాంటి స్కూల్లో పూర్తిగా నడుస్తాయో లేదో మధ్యలో తెలియని పరిస్థితి నెలకొందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వేముల జ్యోతిబాసు, మండల అధ్యక్షులు ఫర్దిన్, మైసోల్ల నరేందర్, వేములకొండ వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ చామలను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-అడ్డగూడూరు



భువనగిరిఎంపీ చామల కిరణ కుమార్‌రెడ్డిని హైదరాబాదులోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం అడ్డ గూడూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలు వాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మోత్కూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లభట్ల పూర్ణచందర్ రావు , మెట్టు దయాకర్‌రెడ్డి, పనుమటి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

డీజిల్ ట్యాంకర్ బోల్తా డబ్బాలతో ఎగబడ్డ జనం



నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని పెద్ద పర్వతాపూర్ గ్రామ శివారులో డీజిల్ ట్యాంకర్ (లారీ) బోల్తా కొట్టింది సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలకు వెళ్తే..డీజిల్ ట్యాంకర్ kk53aaబి6497 గల ట్యాంకర్ గూగుల్ లోకేషన్ నమ్ముకుని వెళ్తున్న సమయంలో పెద్దపర్వతాపూర్ నుండి చూపించగా గ్రామ శివారులో రోడ్డు పక్కనే పోసిన మట్టి ఉండడంతో డీజిల్ ట్యాంకర్ లారీ బోల్తా కొట్టింది.దీనిని గమనించిన కొంత మంది బకెట్లు,డబ్బాలలో లైన్‌కట్టారు. వివరాలు తెలుసుకున్న పోలీసులు అక్కడ చేరుకొని నియంత్రించారు.క్రేన్ సహాయంతో ట్యాంకర్‌ను సరి చేశారు.

దండుమల్కాపురంలో బడిబాట కార్యక్రమం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు.మూడేండ్లు దాటిన పిల్లలను అంగన్వాడీ స్కూళ్లలోని చేర్పించాలని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు పనికి పోకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శెట్టి శ్రీనివాస్, ఉపాధ్యాయులు సావిత్రి,పద్మజ, సంఘ బంధ అధ్యక్షురాలు హలిమబీ, నవనీత అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి,సోనీ,శైలజ, హెల్పర్లు, యువకులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ-హాలియా

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని చింతగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బిరెడ్డి వేమారెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని రామడుగు గ్రామంలో ఉపాధ్యాయులతో కలిసి ఇల్లిల్లు తిరిగి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్య కోసం కల్పిస్తున్న సదుపాయాలను గురించి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో రామడుగు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట మధు, వెంకన్న పాఠశాల ఉపాధ్యాయులు గడ్డం శ్యాంప్రసాద్, పురం వెంకటయ్య డాక్టర్ సాగర్ల సత్తయ్య, పేర్ల వెంకటేశ్వర్లు, దూసరి మధు, ఈగల లింగయ్య తదితరులు పాల్గొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇబ్రహీంపేట గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగీతరావు ఉపాధ్యాయులతో కలిసి ఇల్లిల్లు తిరిగి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్య కోసం కల్పిస్తున్న సదుపాయాలను గురించి తెలుపుతూ విద్యార్థులను పాఠశాలలో చేయవలసిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఓ సరిత, ఎస్ సరిత, మహేశ్వరీ, జమీల, దయాకర్, శంకరాచారి పాల్గొన్నారు.



నకిరేకల్‌లో

నకిరేకల్ : బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని నోముల, కాశివారిగూడెం, నెల్లిబండ గ్రామాలలో పాఠశాల కమిటీ బాధ్యులు, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులతో కలిసి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని కోరుతూ ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుందరి, వీరయ్య, మంజుల, ఉపాధ్యాయులు ముసుకు కవిత, కే విద్యాసాగర్ రెడ్డి,బి. వెంకటయ్య, నెల్లిబండ పాఠశాల చైర్ పర్సన్ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : ప్రొఫెసర్ బయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండలంలో పొట్టివాని తండా ప్రాథమిక పాఠశాలతో పాటు పలు గ్రామాల్లో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శుక్రవారం ర్యాలీలు నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మెన్‌రామవత్ విజయ ధస్సు, పాఠశాల ఉపాధ్యాయులు ఇరుమాది పాపిరెడ్డి, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)ను ఆదరించి ఓట్లేసిన వారందరికీ ధన్యవాదాలు

నవతెలంగాణ-చండూరు



భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో సీపీఐ(ఎం)ను ఆదరించి ఓట్లేసిన ప్రజలకు, మున్సిపల్ కార్మికులకు, గ్రామపంచాయతీ కార్మికులకు, అంగన్వాడి సిబ్బంది, ఆశాలు, వివోఏలు, మధ్యాహ్న భోజన కార్మికులకు, మిషన్ భగీరథ కార్మికులకు, అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలకు, మీడియా ప్రతినిధులకు సిఐటియు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మతోన్మాదం, మహిళలపై దాడులు, మేధావులపై నిర్బంధం, అప్రజాస్వామిక పరిపాలన బీజేపీ అనుసరి స్తుందన్నారు. మండలంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలనిఆయన అన్నారు. చండూరు ప్రభుత్వ ఆసుపత్రిలోమౌలిక వసతులు లేకరోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనిఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లోఓటు వేసినప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

ముగురు కాలువలో పడి మతిస్థిమితం లేని మహిళా మృతి

నవతెలంగాణ-దేవరకొండ

మతిస్థిమితం లేని మహిళా మురుగు కాలువలో పడి మృతి చెందిన సంఘటన శుక్రవారం పట్టణకేంద్రంలో జరిగింది. దేవరకొండ సీఐ నరసింహులు తెలిపిన వివరాల ప్రకారం ...నాంపల్లి మండలం లింగోటం గ్రామానికి చెందిన దుబ్బ శోభ(45) మతిస్థిమితం కోల్పోయి గురువారం దేవరకొండ పట్టణానికి వచ్చింది .సాయంత్రం భారీ వర్షం రావడంతో మార్కెట్ యార్డులో చెట్టు కింద కూర్చుంది . సమీపంలోని మార్కెట్ యార్డ్ మురుగు కాలువలో పడి మృతి చెందింది. మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

బడి బాటలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-తిరుమలగిరి



బడిబాట కార్యక్రమంలో భాగంగా తిరుమలగిరి మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని ఉపాధ్యాయినిలు శుక్రవారం అడ్మిషన్ల కోసం ప్రచారం నిర్వహించసాగారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేక అధికారిని రాపోలు సుస్మిత మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉండబడిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆడపిల్లలకు మంచి రక్షణ, నాణ్యమైన విద్య బోధనతో పాటు పోషకాహారంతో మంచి భోజనం, యూనిఫార్మ్, టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, ఆడపిల్లలకు ప్రభుత్వ అందించే కిట్స్, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఆంగ్ల మాధ్యమంలో బోధన జరుగుతుందని విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు కవిత, యశోద, శిరీష ఇందిరా,కవిత,సునీత, సునీత, తదితర ఉపాధ్యాయినిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోడ్ ముగిసింది

- సామాన్యులకూ తప్పనున్న అగచాట్లు
- యథావిధిగా ప్రభుత్వ కార్యకలాపాలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ మార్చి 16న విడు దల కాగా.. అప్పటి నుంచి ఎన్నికల నియా మవళి(కోడ్ ఆఫ్ కండక్ట్) అమల్లోకి వచ్చింది. ఫలితాలు వెలువడటంతో గురువారం కోడ్‌ను ఎత్తివేస్తున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. సరిగ్గా 81 రోజులు కోడ్ అమలు దృష్ట్యా ప్రజా సంబంధ ప్రభుత్వ కార్యకలాపాలు నిలిచిపోగా.. సామాన్యులు నిబంధనల నడుమ ఉక్కిరిబిక్కిరయ్యారు. కోడ్ ఎత్తివేతతో యథావిధిగా ప్రభుత్వ యంత్రాంగ సేవలు ఊపందుకోనుండగా.. అభివృద్ధి పనులు పరుగు తీయనున్నాయి. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన వెలువడటమే తరువాయి సరిహద్దుల్లో చెక్‌పోస్టుల ఏర్పాట్లు, పోలీసుల నిరంతర తనిఖీలు ముమ్మర మయ్యాయి. అదే సమయంలో వివాహాల సీజన్ కావడంతో రూ.50 వేలకు మించి నగదు పట్టుబడితే వాటి ఆధారాలు చూపాలని నిబంధనలు విధించడంతో సంబంధీకులు నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. అత్యవసర సమయంలో ఆసుపత్రి బిల్లులు కట్టేందుకు నగదు తీసుకెళ్లడం ఇబ్బందికర పరిస్థితిని తెచ్చి పెట్టింది. మరోవైపు ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్న వేళ రైతులు విత్తనాలు, ఎరువుల కోసం నగదు తీసుకెళ్లేందుకు వెనుకడుగు వేయాల్సిన ఇబ్బందికర పరిస్థితి ఎదురైంది.

పథకాల అమలుకు మార్గం సుగమం..

ప్రభుత్వ పథకాల అమలుకు కోడ్ అడ్డంకిగా మారడంతో ప్రజాపాలన కార్యక్రమం కింద ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకున్న వారికి ప్రయోజనాలు దక్కకుండాపోయాయి. ముఖ్యంగా 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తుకు కొంతమంది దూరమయ్యారు. కొత్త దరఖాస్తులకు అవకాశం లేకుండాపోయింది. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుకు నోచుకోలేదు. నిధులు మంజూరై ప్రారంభం కాని ప్రగతి పనులూ నిలిచిపోయాయి. కోడ్ ఎత్తివేతతో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలు జోరందుకోనుంది. ప్రభుత్వానికి ఆదాయం ఇచ్చే రిజిస్ట్రే షన్ల శాఖలోనూ లావాదేవీలు మందగించాయంటే నగదు నిబంధనలే కారణంగా నిలిచాయి.

ప్రజావాణి ప్రారంభం..

ఎన్నికల కోడ్ ఎత్తివేతతో కలెక్టరేట్లలో వచ్చే సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం కానుంది. దాదాపు మూడు నెలల పాటు సామాన్యుల నుంచి అర్జీల స్వీకరణ నిలి చిపోవడంతో వారి సమస్యలపై అధికారులు దృష్టి సారించలేపోయారు. ఇదే అదనుగా తహసీల్దార్ కార్యాలయాల్లో రైతుల నుంచి అందిన కాడికి దండుకున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మామూలు కుల, ఆదాయ, నివాస పత్రాల జారీకి సైతం నిబంధనల సాకుచూపి ఇష్టారీతిన డబ్బులు వసూలు చేశారంటే తహసీల్ కార్యాలయ సిబ్బంది బరితె గింపునకు నిదర్శనంగా నిలిచింది.ఎన్నికల తర్వాత ఎలాగూ బదిలీ అవుతామనే ధీమాతో సాంకేతిక కారణాలు చూపి రిజి స్ట్రేషన్లకు వచ్చిన రైతుల నుంచి రూ. లక్షల్లో దండుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి అధికారులపై ఇప్పుడు ప్రజావాణిలో ఫిర్యాదు చేసే అవకాశం రానుంది. సామాన్యుల అర్జీల స్వీకరణకు ప్రజావాణి కార్యక్రమాలు వేదికగా నిలవనున్నాయి.

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తా

- తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గాన్ని ఈ ఐదు ఏండ్లలో అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తానని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గం ఏర్పడిన నాటినుండి నేటి వరకు ఎంతో మంది హేమాహేమీలు పోటీచేసి గెలిచారే తప్ప వారికి మెజార్టీ రాలేదని ఆయన చెప్పారు. డిసెంబర్లో జరిగిన ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు తన శ్రమను గుర్తించి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతోపాటు తన సేవలకు ప్రతిఫలంగా ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన చెప్పారు. గతంలో ఏ పార్టీ నుండి పోటీచేసిన నాయకునికి రాని మెజార్టీ తనకు 52 వేల ఓట్ల మెజార్టీ ఇచ్చి ఈ ప్రజలంతా తనకు మద్దతుపలుకారని చెప్పారు. అలాగే నేడు జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి చాముల కిరణ్ కుమార్ రెడ్డికి 70 వేలఓట్ల మెజార్టీని ఇచ్చి మరో



మారు జిల్లాలోనే తుంగతుర్తి నియోజకవర్గం చరిత్ర సృష్టించిందని ఆయన చెప్పారు. ఇదంతా మందుల సామేల్ కృషేనని ఆయన చెప్పారు. నియోజకవర్గంలోని తండాలకు సిసి రోడ్లను మంజూరు చేయిస్తానని అని తెలిపారు. అలాగే విద్యా వైద్యం తో పాటు నియోజకవర్గంలో తిరుమలగిరి, తొండ మాలిపురం, తాటిపాముల అనంతారం నందాపురం గ్రామాలకు శ్రీరామ్ సాగర్ జలాల ద్వారా తాగు, సాగునీటిని రప్పిస్తానని అన్నారు. ఇందుకోసం తాను జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో ఈ విషయాన్ని చర్చించానని, అందుకు సానుకూలంగా స్పందించారని అన్నారు. అలాగే నియోజకవర్గం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అలాగే జిల్లా మంత్రుల సహకారంతో మంజూరు చేయించానని అని చెప్పారు. త్వరలోనే కళాశాలను ప్రారంభించడానికి సన్నాహాలు పూర్తి చేస్తారని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్ చాగంటి అనసూయ రాములు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమిలాల్, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మున్సిపాలిటీ అధ్యక్షులు పేరాల వీరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, పిఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, ఎస్టీ సెల్ నాయకులు రామోజీ, మద్దిరాల మండల పార్టీ అధ్యక్షుడు అవిలమల్లు, అన్నెబోయిన సుధాకర్, తుంగతుర్తి మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య, ఫతేపురం సుధాకర్, రాపాక సోమేశ్, దుపటి మల్లయ్య ఆకుల బుచ్చిబాబు, పొనగంటి నరసింహారెడ్డి, నాతి వీరమల్లు గౌడ్, నాయిని కృష్ణ పాల్గొన్నారు.

రంగభార్గవ్‌రాజుకు ఘన సన్మానం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల కేంద్రంలోని సామాన్య కుటుంబానికి చెందిన సరస్వతి పుత్రుడు రంగభార్గవ్ రాజుగౌడ్ ఎంసెట్ నీట్‌ప్రవేశపరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకు సాధించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.శుక్రవారం ఈ సందర్భంగా రాజపేటలోని మహిమాన్విత కోరిన కోరికలు తీర్చే శ్రీ రామకృష్ణసాయి మందిరంలో ఘనసన్మానం చేశారు. రంగ నరసింహులు లక్ష్మి దంపతుల కుమారుడైన రంగభార్గవ్ రాజుగౌడ్ ఎంతో శ్రమించి పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. ఎంసెట్‌లో 4000 ర్యాంకు, నీట్ లో 626 మార్కులు సాధించి అందరి ప్రశంసలు పొందాడు.పేద సామాన్య కుటుంబంలో జన్మించిన ఆయన తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సరస్వతీ పుత్రునిగా నిరూపించుకున్నాడు. సెలవుల సమయంలో ఇంటికి వచ్చిన సందర్భాల్లో తమ తల్లిదండ్రులు చేస్తున్న వృత్తిలో హోటల్‌లో సాయం చేస్తాడు. తల్లిదండ్రుల నమ్మకాన్ని,



తన లక్ష్యాన్ని సాధించిన రంగ భార్గవ్‌రాజుగౌడ్ సొంత గ్రామమైన పాముకు ంటకుకు, రాజపేట మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాడు. ఆలయ అర్చకస్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్‌శర్మ వేద ఆశీర్వచనం చేసి శ్రీ స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించారు. అభినందించారు. ఫొటోగ్రాఫర్ల సంఘం మండలఅధ్యక్షులు రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ ప్రెస్ ఫొటోగ్రాఫర్ బిర్రు శ్రీను భాగ్యలక్ష్మి దంపతులు చేనేత శాలువాతో సత్కరించారు. ఆలయ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు నంగునూరురాజు సన్మానించారు.

చామలకు పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ శుభాకాంక్షలు

నవతెలంగాణ-తిరుమలగిరి

నూతనంగా ఘన విజయం సాధించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని హైదరాబాద్‌లోని పెద్ద అంబర్‌పేట్ లోని వారి కార్యాలయంలో తుంగతుర్తి నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ వారు ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు విపి దానియేలు, జనరల్ సెక్రటరీ మందుల బాబురావు, గౌరవ సలహాదారులు రమేష్,చైర్మన్ వేముల హానోకు, కేలోతు చంద్రశేఖర్, స్వామిదాసు, సీమోను, బి. జయరాజు, వాటం సమూయేలు, సుధీర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసిన కోడి వెంకన్న

- కాంగ్రెస్‌లో చేరబోతున్నారని చర్చ

నవతెలంగాణ-చండూరు

చండూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన డీసీసీబీ డైరెక్టర్ కోడి సుష్మ భర్త, కౌన్సిలర్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు అయిన కోడి వెంకన్న, స్థానికంగా బీఆర్ఎస్ ముఖ్య నాయకుడిగా, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అనుచరుడుగా ఉన్నారు. కాగా శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని తన సోదరుడైన మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు తో కలిసి వెళ్లి హైదరాబాదులో కలిశారు. దీంతో కోడి వెంకన్న కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లుగా స్థానికంగా జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ విషయమై ఆయనను వివరణ కోరగా నల్గొండ డీసీసీబీ చైర్మెన్ అవిశ్వాస విషయమై ఎమ్మెల్యేను కలిశానని రాజకీయ ప్రస్తావన ఏమీ లేదంటూ చెప్పుకొచ్చారు.

రాజపేట మండలంలో చెరువులు, కుంటల స్థలాలు ఆక్రమణ

- స్పందించని అధికారులు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలో ఐబీపరిధిలోని ప్రభుత్వ కుంటలు చెరువులు అన్యాక్రాంతానికి గురవుతున్నాయి. నమిల గ్రామ పరిధిలో ఉన్న కుంటస్థలాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారి కబ్జా చేసుకొని దర్జాగా ఫెన్సింగ్ చేశారు.శుక్రవారం ఇట్టి విషయాన్ని రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. కుంట స్థలం అక్రములతో పాటు సంబంధిత కాలువను కూడా పూడ్చివేశారు.దీంతో కుంటలోకి నీరు రావడం కష్టతరంగా మారడంతో పాటు కాల్వల ద్వారా వెళ్లే నీరు పంట పొలాలను ముంచేత్తే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇలా మండలంలోని అన్ని గ్రామాల పరిధిలో ఉన్న కుంటల చెరువుల పరిస్థితి ఇదేవిధంగా ఉందని రైతులు చెబుతున్నారు. నమిల కుంట కబ్జా విషయంపై సంబంధిత వ్యక్తిని వివరణ కోరగా తాను కుంటస్థలాన్ని కబ్జా చేయలేదని, తాను కొనుగోలు చేసిన ఎకరం స్థలం పరిధిలో ఫెన్సింగ్ చేసినట్లు వివరించారు. అధికారులు వెంటనే స్పందించి మండలంలోని అన్ని కుంటలు, చెరువుల స్థలాల ఆక్రమణలపై సర్వే చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

మా కాలనీ రోడ్లు బాగు చేయండి సారూ..

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని మల్లపురాజుపల్లి గ్రామంలో వీధులలోని రోడ్లు గుంతల మయంగా మారి చిన్నపాటి వర్షానికి గుంతల్లో నీళ్లు నిలబడి మనుషులు నడవడానికి కూడా వీలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, రోడ్లు వేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. కాలనీల్లో నీరు నిలువ ఉండడం వల్ల దోమలు, ఈగలు స్వైరవిహారం చేస్తున్నాయని, దీంతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించు కోవడంలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మా గ్రామంలో రోడ్లు బాగు చేసి మా ఆరోగ్యాలను కాపాడండి సారూ అంటూ వేడుకుంటున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా స్టోన్‌క్రషర్లు

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని పలు గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నడుస్తున్న స్టోన్‌క్రషర్ల యాజమాన్యంపై అధికారులు చర్యలు తీసుకోవాలని శుక్రవారం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. అనంతరం ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ మైలారం జంగయ్య మాట్లా డుతూ జనజీవనాన్ని అతలాకుతలం చేసిన స్టోన్‌క్రషర్ల భారీ బ్లాస్టింగ్ మీద ఏడాదితో పాటు ప్రజలతో కలిసి ఉద్యమించినా సంబంధిత మైనింగ్, పొల్యూషన్, రెవెన్యూ, పోలీస్ అధికారులు ఒకరిపై మరొకరు నెపం మోపి తప్పించుకొని ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేశారని, యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు వట్టిపల్లి సుదర్శన్, ఊట్ల రమేష్, మైలారం నర్సింహ, సుదర్శన్, ఆశయ్య, రాంబాబు, సల్లభిక్షపతి, సుంచు యాదగిరి, సల్ల రవి, ప్రవీణ్, సత్యనారాయణ, స్వామి, మైసయ్య, పండుగ ప్రభాకర్, బిట్టు శ్రీనివాస్, రాజు, పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో దొంగలుగా మారిన అన్నదమ్ములు

- ఒంటరిగా ఉన్న వృద్ధులే టార్గెట్
- అరెస్ట్ చేసిన గుండాల పోలీసులు
- 6 తులాల గోల్డ్,బైక్ స్వాధీనం

నవతెలంగాణ-గుండాల




ఆర్థిక ఇబ్బందులతో ఓ ఇద్దరు అన్నదమ్ములు దొంగలుగా మారారు.వృద్ధ మహిళలే టార్గెట్‌గా చైన్ స్నాచింగ్స్ చేస్తూ పోలీసులకు చిక్కారు.ఈ ఘటన యాదాద్రి జిల్లా గుండాలలో చోటుచేసుకుంది.గుండాల ఎస్సై డి.యాకన్న తెలిపిన వివరాల ప్రకారం... జనగాం జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి సీతరాంపురానికి చెందిన నల్ల ప్రశాంత్, శ్రీకాంత్ ఇద్దరు అన్నదమ్ములు. జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వెళ్లి అన్న ప్రశాంత్ ఓలాలో పనిచేస్తుండగా, తమ్ముడు శ్రీకాంత్ ఫార్మా కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. కుటుంబఅవసరాలు పెరగడంతో ఆర్థిక ఇబ్బందులు భరించలేక త్వరగా డబ్బు సంపాదించాలని ఆలోచనతో తమ్ముడు శ్రీకాంత్ చైన్‌స్నాచింగ్స్ చేయాలని భావించి అన్న ప్రశాంత్‌తో మాట్లాడి ఒప్పించాడు.దీంతో ఇద్దరు నెంబర్‌ప్లేట్ మార్చిన బైక్‌పై తిరుగుతూ ఒంటరిగా ఉన్న మహిళలనే టార్గెట్‌గా చేసుకొని చైన్స్ స్నాచింగ్స్‌కు పాల్పడుతున్నారు.భువనగిరి జిల్లాలో వరుస చైన్‌స్నాచింగ్స్‌కు పాల్పడడంతో భువనగిరి రూరల్ పిఎస్‌లో వారిద్దరిపై కేసు నమోదైంది.గుండాల మండలం అనంతారం గ్రామంలో ఈనెల 2న ఈ ఇద్దరు దొంగలు ఓ మహిళ మెడలో పుస్తెలతాడు లాక్కెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్న నేపథ్యంలో గుండాల ఎస్ఐ యాకన్న సిబ్బందితో గంగాపురం రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా నెంబర్ ప్లేట్ మార్చిన బైక్‌పై అనుమానాస్పదంగా వెళ్తున్న ఇద్దర్ని అదుపులోకి తీసుకున్నారు.వారిని విచారించగా చైన్‌స్నాచింగ్‌కు పాల్పడుతున్నట్టుగా విచారణలో ఒప్పుకున్నారు.పోలీసులు వారి నుంచి ఆరు తులాల బంగారం, ఒక బైక్ స్వాధీనం చేసుకున్నారు. చైన్ స్నాచర్లను పట్టుకున్న ఎస్ఐ యాకన్న సిబ్బంది ప్రశాంత్, సైదులు, వినోద్‌లను భువనగిరి డీసీపీ రాజేష్‌చంద్ర అభినందించి రివార్డు అందజేశారు.

ఘనంగా లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి కల్యాణం

నవతెలంగాణ-వేములపల్లి



మండలంలోని రావులపెంట గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి కల్యాణం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రావులపెంట సమీపంలోని భీమవరం సూర్యాపేట రహదారిపై కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి 14వ కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు కళ్యాణాన్ని తిలకించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు దాతలు సహాయంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా చర్యలు తీసుకున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జిన్నే నాగిరెడ్డి ,అవిరెండ్ల వేను తెలిపారు. దాతలు ఆలయ అభివృద్ధికి తమ వంతు సాయం అందించాలని కోరారు. స్వామివారి కల్యాణం కోసం సహాయ సహకార అందించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.



భవాని ప్రసాద్‌కు సన్మానం

నవతెలంగాణ-డిండి

ఆల్ ఇండియా నీట్ పరీక్షల్లో 720 మార్కులకు గాను 552 మార్కులు తవక్లాపూర్ గ్రామానికి చెందిన భయ్యా వెంకటయ్య, రమాదేవిల కుమా రుడు భయ్యా భవాని ప్రసాద్ ఉత్తీర్ణత సాధించాడు. సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు గోరటి వెంకటయ్య చేతుల మీదుగా శుక్రవారం భయ్యా భవాని ప్రసాద్ కు శాలువా కప్పి పూలమాల వేసి సన్మానం చేశారు. బాగా చదువుకొని తల్లిదండ్రులకు, తవక్లాపూర్ గ్రామానికి, గుండ్లపల్లి మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, ఎఐవైఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్, సిపిఐ తవక్లాపూర్ గ్రామశాఖ కార్యదర్శి వంకేశ్వరం చక్రి, సహాయ కార్యదర్శి బయ్య శ్రీను, గోరటి అల్లయ్య, నూనె వెంకటేష్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

నవతెలంగాణ-డిండి



ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్టు ఎస్ ఐ టి.రాజు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో పెట్రోలింగ్ చేస్తుండగా రెండు ట్రాక్టర్లలో ఇసుక అక్రమంగా చేస్తుండగా వాటిని పట్టుకున్నారు. డ్రైవర్ లు నాగర్ కర్నూలు జిల్లా, ఉప్పునుంతల మండలం, తిరుమలాపురం గ్రామం కు చెందిన రాసమళ్ళ ఆంజనేయులు ,ఎగూరు మండలం తిప్పరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తవుళ్ళ శ్రీనివాస్ తండ్రి కృష్ణయ్య లపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం జూన్ 08, 2024 www.navatelangana.com

వార్డెన్‌ను బదిలీ చేయాలని వినతి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

సాంఘిక సంక్షేమ శాఖ బాలికల ఏ-హాస్టల్ వార్డెన్ రమ్య సుధా సుదీర్ఘకాలంగా నల్లగొండలో పనిచేస్తున్నారని, వార్డెన్‌ను బదిలీ చేయాలని కోరుతూ జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ సభ్యులు గోలి సైదులు ఆధ్వర్యంలో శుక్రవారం సాంఘీక సంక్షేమశాఖ డిడికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోలి సైదులు మాట్లాడుతూ హాస్టల్లో మెనూ పాటించడం లేదని తెలిపారు. ఆడ పిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ చులకనగా చూస్తుందని ఆరోపించారు. వెంటనే వార్డెన్ రమ్య సుధాను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తెలుగమల్ల రవీందర్, మురళి, రాంబాబుతదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠినచర్యలు

నవతెలంగాణ-బొమ్మలరామారం




నకిలీ విత్తనాలు అమ్మితే కఠినచర్యలు తప్పవని ఏడీఏ దేవ్‌సింగ్ హెచ్చరించారు.శుక్రవారం మండల కేంద్రంతోపాటు చీకటిమామిడి, మర్యాల, గ్రామాల్లో విత్తన దుకాణాలను ఆయన ఆకస్మితంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విత్తన రశీదులు, ఇన్‌వాయిలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు.విత్తనప్యాకెట్ల పై వివరాలు లేకపోతే వాటిని అమ్మవద్దని,విత్తనాలు స్టాక్‌ధరలను స్టాక్ బోర్డుపై నమోదు చేయాలిని షాపుల నిర్వాహకులకు సూచించారు. విత్తనాలు ఎక్కువధరలను అమ్మితే సంబంధిత అధికారులకు సమాచారమివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోచంపల్లి ఎంపీఓ ఖాన్, ఏఓ పద్మ, పోలీస్ సిబ్బంది యాదగిరి, నవీన్, దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

- 9న ఉదయం 10:30 నుండి 1:00 వరకు పరీక్ష
- 47 పరీక్షాకంద్రాలు.. 16 899 మంది అభ్యర్థులు
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఈ నెల 9న నిర్వహించనున్న గ్రూపు-1 ప్రిలిమినరీ పరీక్షకు జిల్లాలో అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష జరగనుంది. నల్గొండ జిల్లాలో మొత్తం 47 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షా కేంద్రాలలో 16899 మంది అభ్యర్థులు పరీక్షను రాయనున్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఆసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని చర్యలూ తీసుకొన్నారు. పరీక్షలు నిర్వహించే రోజున అన్ని పరీక్ష కేంద్రాల పరిధిలో 144వ సెక్షన్ అమల్లో ఉంటుంది. పరీక్షా కేంద్రాలకు 3 కిలో మీటర్ల పరిధిలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయనున్నారు. పోలీస్‌ల ద్వారా



అవసరమైన గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. 47 పరీక్ష కేంద్రాలలో బందోబస్తు తోపాటు, పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులు వెళ్లే ముందు తనిఖీచేయడం, అలాగే మహిళా అభ్యర్థుల తనిఖీకి మహిళా పోలీసులను సైతం నియమించారు. అనుమతించిన వారు తప్ప ఇతరులు ఎవరు వెళ్లడానికి వీలులేదు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అన్ని కేంద్రాల వద్ద అత్యవసర వైద్య సేవలు ఏర్పాటు చేస్తున్నారు. మున్సిపాలిటీ ద్వారా పరిశుభ్రత కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. ఆర్టీసీ ద్వారా అవసరమైనన్ని బస్సులను నడపనున్నారు. అభ్యర్థులు ఉదయం 10 గంటల లోపే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. 10 తర్వాత వస్తే పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరగదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇంకా హాల్ టికెట్లు రాని అభ్యర్థులు హాల్ టికెట్లను www.tspsc.gov.in ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు.పరీక్ష కేంద్రంలోకి క్యాలిక్యులేటర్లు, పేజర్లు, సెల్ ఫోన్లు, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్ లు, బ్లూటూత్ డివైస్లు, వాచ్ లు, మ్యాథమెటికల్ టేబుల్స్, లాక్ బుక్కులు, లాగ్ టేబుల్స్ తీసుకురాకూడదు.వాలెట్లు, హ్యాండ్ బ్యాగ్ లు, ఫోచస్, రైటింగ్ ప్యాడ్, నోట్ చార్ట్స్, లూజ్ సీట్లు, అలాగే బంగారు ఆభరణాలు, ఇతర గాడ్జట్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, రికార్డింగ్ వస్తువులు తీసుకు వచ్చేందుకు అనుమతి లేదు.అభ్యర్థులు బూట్లు కాకుండా చెప్పులు మాత్రమే వేసుకోని రావాలి.

క్రీడలతో మానసికోల్లాసం

- భువనగిరిఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



నేటి యువతి యువకులు క్రీడలతో శారీరక దృఢత్వం,మానసికోల్లాసం పెంపొందించుకోవాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్, త్రోబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హయత్‌నగర్‌లోని వర్డ్ అండ్ డీడ్ పాఠశాల గ్రౌండ్స్‌లో జరుగుతున్న 47వ సీనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌కు ఆయన హాజరయ్యారు.రాజస్థాన్ వర్సెస్ కేరళ మహిళా జట్ల లీగ్ మ్యాచ్‌ని టాస్ వేసి ప్రారంభించి మాట్లాడారు.యువత మొబైల్ ఫోన్‌కు అలవాటు పడి పెడదారి పడకుండా క్రీడలపై దృష్టి సారించి మానసికంగా, శారీరకంగా దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు. పాఠశాల పాఠ్యాంశాలలో క్రీడలు, వ్యాయామ విద్య ఒక అంతర్భాగంగా చేర్చాలన్నారు.చదువుకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో విద్యార్థులు క్రీడలకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రానున్నరోజులలో రాష్ట్రంలో క్రీడలను మరింత అభివృద్ధి చేస్తామని, తల్లిదండ్రులు కూడా పిల్లలను క్రీడలలో చదువుతో పాటు సమానంగా ప్రోత్సహించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో చాలామంది గ్రామాలలో క్రీడలలో నైపుణ్యమైన విద్యార్థులు ఉంటారని, క్రీడల్లో నైపుణ్యత పెంపొందించుకోవడానికి ఆర్థిక స్తోమత లేక గ్రామాలలోనే ఉండిపోతున్నారని, అటువంటి క్రీడాకారులను గుర్తించి ఆర్థికసాయం చేసి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.సీఎంతో చర్చించి క్రీడల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్యం శ్రీరంగం, ప్రధానకార్యదర్శి కృష్ణారెడ్డి 26 రాష్ట్రాల నుండి హాజరైనటువంటి క్రీడాకారులు ఫిజికల్ డైరెక్టర్లు కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

26, 27తేదీల్లో కేవీపీఎస్ జిల్లా శిక్షణాతరగతులు



నవతెలంగాణ-నల్లగొండటౌన్

సామాజిక ఉద్యమాలు, దళితుల సంక్షేమం కోసం, దళితులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నికరమైన పోరాటాలు నిర్వహిస్తున్న కేవీపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి శిక్షణ తరగతులు ఈనెల 26, 27తేదీల్లో నల్లగొండలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. శుక్రవారం దొడ్డి కొమరయ్య భవనంలో ఆ సంఘం నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయిలో సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహిస్తామని తెలిపారు. సంక్షేమ హాస్టల్లో సమస్యలకు నిలయంగా మారాయని తెలిపారు. బి ఏ ఎస్ స్కీం కింద సీట్ల కేటాయింపు పారదర్శకంగా జరగాలని వసతులు లేని శ్రీ చైతన్య స్కూల్లో అడ్మిషన్లు నిలిపివేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీసు బేరర్స్ బొట్టు శివకుమార్, కోడి రెక్క మల్లన్న, పెరిక విజయ్ కుమార్, బొల్లు రవీందర్, ఉంటే పాక కృష్ణ, కోడి రెక్క రాధిక, పెరికే విజయకుమార్, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు, దంతాల నాగార్జున, పెరికే మల్లయ్య, దేవయ్య,అచ్చాలు, పెరికే మల్లయ్య, శివలింగం. తదితరులు పాల్గొన్నారు.

ర్యాంపులు తొలగించడం అన్యాయం

- కొంతమంది వ్యక్తులు కక్ష సాధింపు చర్యగా దౌర్జన్యం
- డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, గాయత్రి

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలో గత 15 సంవత్సరాల క్రితం కట్టిన భవనానికి ర్యాంపు మెట్లు అక్రమంగా తొలగించడం అన్యాయమని డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్, గాయత్రిలు విమర్శించారు. శుక్రవారం స్థానిక తమ నివాసం వద్ద వారు విలేకరులతో మాట్లాడారు. మున్సిపాలిటీ సిబ్బందికి ఇన్ని సంవత్సరాలుగా అడ్డురాని ర్యాంపు మెట్లు ఇప్పుడే అడ్డు వచ్చిందా అని వారు ప్రశ్నించారు. కక్ష్య సాధింపు చర్యలతో తీసివేశారని వారు ఆరోపించారు. దీనిపై మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేయగా ఆయన సమాధానం చెప్పకుండానే ఫోన్ పెట్టేశారని వారు తెలిపారు. చట్ట ప్రకారంగా మూడు నోటీసులు ఇవ్వాల్సి ఉండగా తమకు ఒకటే నోటీసు ఇచ్చారని దీనికి గాను తాము త్వరలోనే ర్యాంపులు తొలగిస్తామని నోటోస్ కు సమాధానం ఇవ్వడం జరిగిందని తెలిపారు. కానీ రాత్రికి రాత్రే ఎవరూ లేని సమయంలో ఇలా దౌర్జన్యంగా ర్యాంపులను మెట్లను తొలగించడం ఏంటని వారు ప్రశ్నించారు. ప్రజలకు సేవ



చేసే ఆసుపత్రి భవనానికి ర్యాంపు తొలగిస్తే రోగులు ఎలా నడుస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం కొంత సమయం ఇవ్వకుండా ఇలా దౌర్జన్యంగా ఎవరు లేని సమయంలో ర్యాంపు, మెట్లను తొలగించడం తగదన్నారు. అత్యవసర సమయంలో వచ్చే రోగులు మృతి చెందితే అధికారులు బాధ్యత వహిస్తారా అని వారు ప్రశ్నించారు. అజాతశత్రువులుగా ఉన్న తమ పై కొంతమంది వ్యక్తులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ రాక్షస ఆనందం పొందుతున్నారని ధ్వజమెత్తారు. రోడ్డుకు, కాలువకు ర్యాంపులు అడ్డం లేకున్నా రాజకీయ వత్తిళ్ళతోనే మున్సిపల్ అధికారులు ర్యాంపును తొలగించడం జరిగిందని వారు వాపోయారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఫిర్యాదు చేస్తామని వారు స్పష్టంచేశారు.

విద్యుత్ శాఖలో ప్రయివేటు వ్యక్తిని తొలగించాలని వినతి

నవతెలంగాణ-చింతలపాలెం

విద్యుత్ శాఖలో ప్రయివేటు వ్యక్తిని తొలగించాలని విద్యుత్ ఏడీ వెంకన్నకి గ్రామస్తులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ మండల కేంద్రంలో విద్యుత్ శాఖలో విద్యుత్ బిల్ రీడర్‌గా పనిచేస్తున్న ప్రైవేటు వ్యక్తులు షేక్ మస్తాన్ అతని కొడుకు ఇరువురూ పని చేసేది ప్రైవేట్‌గా అయినా ఒక గవర్నమెంట్ అధికారిలా ఆదిపత్యం చలాయిస్తున్నారని, ఇప్పటికైనా పై అధికారులు స్పందించి విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ప్రైవేట్ వ్యక్తుల పెత్తనాన్ని తీసే విధంగా చూడాలని సామాన్య ప్రజలకు న్యాయం జరగాలని, కరెక్టుగా విద్యుత్ బిల్ రీడింగ్‌లు తీయాలని ప్రజలు కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఏడి విచారణ జరిపి ఈ నెలలో విద్యుత్ బిల్లు రాని 73 మీటర్లను మార్చి కొత్త మీటర్లను ఏర్పాటు చేసిన కరెంటు డిపార్ట్మెంట్ అలా కొత్తగా ఏర్పాటు చేసిన మీటర్లు విద్యుత్ బిల్లు అమాంతం 250 నుండి 400 యూనిట్లు వాడినట్లు రావడంతో ఒక్కొక్క వినియోగదారుడు పైన 1500 నుంచి 3500 పైగా కరెంట్ బిల్లు రావడంతో అది ఆ 73 కుటుంబాలకు పెను భారంగా మారిందన్నారు. బిల్లు రాని మీటర్లను మార్చడానికి స్టక్ అప్ కొట్టి రెండు నెలలు అవుతుంది కాబట్టి రెండు నెలలు యావరేజ్ తీసుకోవడం జరిగిందని, ఈ 73 మీటర్ల బిల్లులపై రివిజన్ చేపట్టి వినియోగదారులకు న్యాయం జరిగేలా చేస్తామని ఎవరు ఆందోళన చెందవద్దని తెలియజేశారు. అనంతరం విచారణ నిమిత్తం షేక్ మస్తాన్ అనే ప్రైవేట్ వ్యక్తిని తక్షణమే విధుల నుంచి తొలగించినామని, అతనికి శుక్రవారం నుంచి కరెంటు డిపార్ట్మెంట్ పనులకి ఎటువంటి సంబంధం లేదని, ఇకనుంచి విద్యుత్ బిల్ రీడింగ్‌లను లైన్మెన్ రమణారెడ్డి, నాగరాజు లు చూసుకుంటారని ఎక్కువ వచ్చిన బిల్లులనీ మరలా రీ రీడింగ్ చేస్తారని తెలిపారు. ఈ విచారణలో చింతలపాలెం ఏఈ హారిక, లైన్మెన్ రమణారెడ్డి, అసిస్టెంట్ లైన్మెన్ నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.



అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్

నవతెలంగాణ- కేతపల్లి

గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల ప్రాథమిక, పశు వైద్యాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి, అవసరమైన చర్యలు చేపట్టాలని ఎంపీపీ పెరుమాల శేఖర్ అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శేఖర్ మాట్లాడుతూ ప్రస్తుత వానకాల సీజన్లో ఈదురు గాలులకు వర్షాలకు కూలిపోయిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త వాటిని పాతి, విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని విద్యుత్ అధికారులకు చెప్పారు. ఉపాధి కూలీలకు సకాలంలో డబ్బులు పడే విధంగా సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో సమ భావన సంఘాల వివో అధ్యక్షులను లను మార్చేందుకు మండల సేర్ప్ అధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రావు ,వైస్ ఎంపీపీ పెద్ద బొసక మాధవి, జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలత ,సహకార సంఘం చైర్మెన్ బోళ్ల వెంకట్ రెడ్డి , వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



పశువుల రవాణాకు నిర్ధారిత పత్రాలు ఉండాలి

- ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్ సీహెచ్ ప్రియాంక

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

పశువుల రవాణాకు నిర్ధారిత ప్రామాణిక పత్రాలు ఉండాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సిహెచ్ ప్రియాంక తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పశుసంవర్ధక శాఖ, రవాణా శాఖ, పోలీస్ శాఖ, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, ఆవులు, ఆవు దూడలను రవాణా చేసే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని, పశువుల రవాణా చేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిధిగా ప్రామాణిక పత్రాలు ఉండాలని వీటిని తప్పకుండా పరిశీలించాలని వారు తెలిపారు. పోలీసులు పశుసంవర్ధక అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పశువుల రవాణాకు సంబంధించి ప్రతి జిల్లా, ఇతర రాష్ట్రాల సరిహద్దు వద్ద ప్రత్యేక పోస్టులు ఏర్పాటు చేయాలని, రవాణా అయ్యే పశువుల విషయంలో నియమ నిబంధనలు క్షుణ్ణంగా పరీక్షించాలని తెలిపారు. చెక్ పోస్ట్ ల వద్ద పశుసంవర్ధక అధికారులు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. పశువులు రవాణా చేసే వాహనంలో అన్ని సౌకర్యాలు పరిశీలించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డిఎస్పి రాములు, పశుసంవర్ధక అధికారి కుమారస్వామి, ఎంవిఐ జయప్రకాశ్ రెడ్డి అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రయివేట్ స్కూళ్ల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌను

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రయివేట్ పాఠశాలలయాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, ప్రయివేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్ అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో ఈ విషయమై శుక్రవారం ఎంఈఓ కార్యాలయంలో ఎంఐఎస్ కో ఆర్డినేటర్ చైతన్యకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు పట్టణంలో కొన్ని ప్రయివేట్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని విమర్శించారు.ప్రయివేట్ పాఠశాలలో విద్యాహక్కు చట్టం అమలు చేసి పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రయివేట్ పాఠశాలలో వసూలు చేస్తున్న ఫీజులని



నోటీస్ బోర్డు మీద పెట్టాలన్నారు.అందులోని స్టాఫ్‌ల యొక్క అర్హతలను డిస్‌ప్లే పెట్టాలని సూచించారు. పాఠశాలలో ఫైర్ సేఫ్టీ శానిటేషన్ ఖచ్చితంగా ఉండాలన్నారు.అనుమతులు లేకుండా పాఠశాలను నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కందుల నాగరాజు,మండల ఉపాధ్యక్షులు కాముని ప్రణయ్, సభ్యులు ప్రదీప్, వేణు, సాధం శ్రీనాథ్ పాల్గొన్నారు.

మాదిగల కవాతును విజయవంతం చేయాలి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

మాదిగల కవాతును జయప్రదం చేయాలని ఎంఎస్పీ జిల్లా నాయకులు దుబ్బ దానయ్య కోరారు.శుక్రవారం భువనగిరి జిలా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ ఎఫ్,అనుబంధసంఘాల జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 7నాడు ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్‌లో జరిగే మాదిగల కవాతుకు మాదిగల ఆత్మగౌరవానికి ప్రతీకగా లక్షలాది మంది మాదిగలు ఈ కవాతుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొల్లూరి హరీష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి నల్ల స్వామిమాదిగ, కుశంగాల కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మూటకొండూర్,పోచంపల్లి, తుర్కపల్లి మండల కన్వీనర్లు అడెపు శ్రీనివాస్ మాదిగ, పాముకుంట్ల బసవయ్య మాదిగ, వంకరి శ్రీకాంత్ మాదిగ , ఎమ్మార్పీఎస్ భువనగిరి పట్టణ కన్వీనర్ కోళ్ల జహంగీర్ మాదిగలు పాల్గొన్నారు.

రైతు భరోసా హామీని అమలు చేయాలి

చండూరు : ఎన్నికల ముందు ఇచ్చిన రైతు భరోసా హామీని తక్షణమే అమలు చేయాలని సీపీఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతు భరోసా సహాయం పై ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమైందన్నారు. నాలుగు రోజుల నుంచి వర్షాలు వస్తుండటంతో రైతులు వ్యవసాయ పెట్టుబడి కోసం ప్రైవేట్ వ్యాపారుల చుట్టూ, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. బ్యాంకులు పాత అప్పులు చెల్లిస్తేనే ఇస్తామని, గత ఐదు సంవత్సరాలుగా అప్పులు చెల్లించటలేదని, రైతులపై ఒత్తిడి చేస్తూ.. కోర్టు ద్వారా నోటీసులు ద్వారా పంపిస్తున్నారన్నారు. రైతు భరోసా కింద ఇస్తానన్న రూ.2లక్షలు తక్షణమే మాఫీచేసి తిరిగి పెట్టుబడి సహాయాన్ని ఇప్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య, మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, కార్యవర్గ సభ్యులు జెల్ల శ్రీను, చెడు బుద్ధి ఉషయ్య, అందిర్క పరమేశ, నెల్లికంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు విజ్ఞానానికి నిలయాలు

పెద్దవూర : ప్రభుత్వ పాఠశాలలు విజ్ఞానానికి నిలయాలు కావాలని ఏటీడీఓ లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని ఊరబావి తండాలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొని ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల సంపూర్ణ మూర్తిమత్వాన్ని వికసింపచేసి ఉజ్వల భవిష్యత్తు కలుగజేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ బాలకృష్ణ, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో గేదె మృతి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

విద్యుద్ఘాతంతో గేదె మృతి చెందిన ఘటన మండలంలోని మిడతనపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గురువారం రాత్రి పడిన గాలి వానతో విద్యుత్ తీగలు తెగినాయి. శుక్రవారం ఉదయం మేతకు వెళ్లిన మొరగుండ్ల చంద్రయ్య గేదె విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది. గేదె విలువ 40,000 వేలు వుంటుందని రైతు తెలిపాడు.

10న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-వలిగొండ

ఉపాధి హామీ చట్టం రక్షణ కోరుతూ ఈనెల 10వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు.సదస్సు జయప్రదం కోరుతూ మండలకేంద్రంలో శుక్రవారం కరపత్రాలు విడుదల చేసి మాట్లాడారు.ఉపాధి హామీ చట్టం అనేక పోరాటాల ద్వారా ఏర్పడిందని, చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక ప్రయత్నాలను చేస్తుందన్నారు.ఈ చట్టం రాష్ట్రంలో పటిష్టంగా అమలు చేసేందుకు సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సదస్సుకు రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సహాయ కార్యదర్శి రాజ్యసభ సభ్యులు శివదాసన్, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం మండల కార్యదర్శి కలుకూరి రామ చందర్, మండల నాయ కులు కందగట్ల సాయిరెడ్డి, కొండూరి సత్తయ్య, గండికోట నరసింహ తదితరులు పాల్గొన్నారు.

గంధమల్ల రిజర్వాయర్ ద్వారా తాగు,సాగునీరందించాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు నియోజకవర్గం సస్యశ్యామలం కొరకు నియోజకవర్గంలోని గంధమల్ల రిజర్వాయర్‌ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గో శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం ఆ పార్టీ కార్యాలయంలో పార్టీ మండలవిస్తృతస్థాయి కౌన్సిల్ సమావేశం చౌడబోయిన పరుశరాములు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40ఏండ్లుగా గంధమల్ల రిజర్వాయర్ కోసం వామపక్ష పార్టీలు స్థానిక నాయకులు సుదీర్ఘ ఉద్యమాలు నిర్వహించాయని చెప్పారు. రిజర్వాయర్ నిర్మాణం ఏర్పాటు విషయంలో గత ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. సాగునీరు లేక వేల ఎకరాలు రియల్ ఎస్టేట్ కబంధహస్తాల్లోకి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, అయిలి సత్తయ్య, తెడ్డు ఆంజనేయులు, పానుగంటి రవి, గాదపాక కిష్టయ్య, వీరబోయిన స్వామి సరళ, బొడ్డు ఆంజనేయులు పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్షను సమర్థవంతంగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక

నవ తెలంగాణ సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో రేపు (జూన్-9 ఆదివారం) నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష సజావుగా, సమర్థవంతంగా నిర్వహించేలా పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టాలని ఆదనవు కలెక్టర్ సిహెచ్. ప్రియాంక అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టీఎస్పీఎస్సీ గ్రూప్-1 పరీక్షా నిర్వహణపై డిపార్టుమెంటల్ అధికారులు, చీఫ్ సూపరింటిడెంట్లు, రూట్ అధికారులు, బయో మెట్రిక్ ఇన్విజిలేటర్లు, ఫ్లయింగ్ స్కాడ్స్, ఐడెంటిఫికేషన్ అధికారులల శిక్షణా కార్యక్రమంలో సమావేశంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంక, అదనపు ఎస్పీ ఎం. నాగేశ్వర రావులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జూన్ 9న ఆదివారం ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్ష సజావుగా సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఉదయం 9 గంటల నుండి బయోమెట్రిక్ హాజరు తీసుకోబడుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో వికలాంగుల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని సూచించారు. సూర్యాపేటలో ఏర్పాటు చేయనున్న 32 కేంద్రాల్లో 9725 మంది అభ్యర్థులు పరీక్షను రాయనున్నారని, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యంగా నిరంతర విద్యుత్ , త్రాగునీరు, టాయిలెట్స్ ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో 10 గంటల తరువాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించవద్దని ఆదేశించారు. అలాగే మహిళలు ఆభరణాలు, మెహంది వలన పరీక్షహాల్‌లో



బయో మెట్రిక్ క్యాప్చర్ చేయడం ఇబ్బందిగా ఉంటుందని తెలిపారు. పరీక్షల నిర్వహణకు నోడల్ అధికారులుగా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్, అదనపు ఎస్పి విధులు నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా కలెక్టరేట్ లోని హెల్ప్ డెస్క్ 6281492368 ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. తదుపరి ఎస్పీ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని అలాగే కేంద్రాలకు దగ్గర ఉన్న జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని అలాగే ప్రతి కేంద్రం వద్ద ఎస్ఐ అలాగే రూట్ లలో సిఐ విధులు నిర్వహిస్తారని నిరంతరం అన్ని కేంద్రాలలో పోలీస్ గస్తీ చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదనవు ఎస్.పి. నాగేశ్వర రావు, జెడ్.పి సి.ఈ. ఓ వివి. అప్పారావు, పి.డి. మధుసూదన రాజు, డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్, డి.ఈ. ఓ అశోక్, యస్.వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్.కో ఆర్డినేటర్ డా" వెంకటేశమ్, డి.ఎస్.పి రవి , పరీక్షల విభాగం పర్యవేక్షకులు పద్మ రావు అధికారులు పాల్గొన్నారు.